JANA SAINYAM

# జనసైన్యం


ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 310 29 సోమవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

## నీళ్ళు ఇవ్వకుంటే భారీ మోటార్లు ఏర్పాటు చేస్తాం



ఎమ్మెల్యే గంగుల కమలాకర్

జనసైన్యం సిటి

కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వరద కాలువ ద్వారా సాగు నీటిని విడుదల చేయకుంటే కేటీఆర్ నాయకత్వంలో రైతులందరితో కలసి కన్నెపల్లి వరకు పాద యాత్ర చేపట్టి మోటార్లను ఆన్ చేసి రైతులకు నీరందిస్తామని రేవంత్ సర్కార్ ను బీఆర్ఎస్ మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హెచ్చరించారు. వరద కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి గంగుల మహాధర్నా నిర్వహించారు. నాగుల మల్యాల శివారులోని ఆచంపల్లి వరద కాలువ ఓటీ స్లూయిస్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు వంటావార్పు చేపట్టి ప్రభుత్వానికి నిరసన తెలిపారు.

**చెరువులు ఎండిపోతున్నాయి..**

ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ.. గత పదేళ్లుగా కళకళలాడిన గొలుసుకట్టు చెరువులు కాంగ్రెస్ పాలనలో మళ్లీ ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ నుంచి సమయానికి సాగునీటిని విడుదల చేయకపోవడంతో కరీంనగర్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నీటిలేక వెలవెలబోతున్నాయని అన్నారు. మేడిగడ్డ నుండి ప్రస్తుతం కూడా వేలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో కలుస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.

**రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు..**

గతంలో ఆంధ్ర పాలకులు తెలంగాణ నీటి వనరులను వినియోగించుకున్నారే తప్ప ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలనే ఆలోచన చేయలేదన్నారు. రైతుల కష్టాలను గుర్తించిన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని పేర్కొన్నారు. రాష్ట్రానికి అవసరమైన నీరు, విద్యుత్తో పాటు రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలిచారని తెలిపారు.

**అందుకే నీళ్లు విడుదల చెయట్లేదు..**

కాళేశ్వరం మోటార్లు నడిపితే కేసీఆర్కు పేరు వస్తుందనే రాజకీయ కారణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విడుదలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. 2009 తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కొత్తపల్లి ప్రాంత పరిస్థితిని చూసి చలించిపోయానని, అనంతరం పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి రోడ్లు, చెరువులు, కుంటలను అభివృద్ధి చేశామని చెప్పారు. కొత్తపల్లి మండలంలోని ఏడు గ్రామాలకు సాగునీరు అందించేందుకు వరద కాలువ నుంచి నాగుల మల్యాల చెరువుకు నీరు చేరేలా తూము ఏర్పాటు చేయించినట్టు తెలిపారు. ఇందుకు అధికారులతో చర్చించి కేసీఆర్ వద్ద నుంచి నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు.

**భారీ మోటార్లు ఏర్పాటు చేస్తాం..**

తూము ఏర్పాటుకు వారి భూములను ఇచ్చి సహకరించిన రైతులకు గంగుల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారం రోజుల్లోగా ప్రభుత్వం స్పందించి తూము ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేసిన గంగుల.. లేనిపక్షంలో వరద కాలువలో భారీ మోటార్లు ఏర్పాటు చేసి రైతులకు నీరు అందిస్తామని హెచ్చరించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, రైతులతో కలిసి కన్నెపల్లి వరకు పాదయాత్ర నిర్వహించి మోటార్లు ఆన్ చేసి రైతులకు నీరందిస్తామని ప్రకటించారు.

## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం




ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్

జనసైన్యం సిటి

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ముకుందల మిశ్రా భవన్‌లో జిల్లా వర్క్‌షాప్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందించలేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజే యూనిఫాంలు అందిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకే పరిమితం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తూ, ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని అనేక మండలాల్లో రెగ్యులర్ ఎంఈఓలు లేకపోవడంతో పాఠశాలల పర్యవేక్షణ సరిగా జరగడం లేదని, ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కొన్ని సంస్థలకు అప్పగించడం వల్ల విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం అందుతోందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వేగంగా విస్తరిస్తున్నాయని, వాటిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రీయింబర్స్‌మెంట్ చెల్లించేవరకు సర్టిఫికెట్లు ఇవ్వబోమని కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, బోగేష్, జిల్లా కమిటీ సభ్యులు సన్నీ, అనిల్, సిద్దిక్, అనిల్, నాయకులు పాల్గొన్నారు.



## జక్కని రవికి జన్మదిన శుభాకాంక్షలు



## రాజ్‌కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



## నరసింహా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

# భూ పోరాటం - ఉప్పల్ భగాయత్‌ను విజయవంతం చేద్దాం



**జనసైన్యం సిటి**
టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవితక్క ఇచ్చిన పిలుపు మేరకు జూలై 2న నిర్వహించనున్న "భూ పోరాటం - ఉప్పల్ భగాయత్" కార్యక్రమాన్ని మిలియన్ మార్చ్‌ను తలపించేలా భారీ ఎత్తున విజయవంతం చేయాలని శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్, కవితక్క సైనికుడు,తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర నాయకులు చెన్నమల్ల చైతన్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని అన్నారు. రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు ఇప్పటికీ సొంత ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడటం బాధాకరమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం ప్రభుత్వం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఈ భూ పోరాటం ఒక చారిత్రాత్మక ఉద్యమంగా నిలవాలని ఆకాంక్షించారు.జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ నలుమూలల నుంచి ఉద్యమకారులు, పాత్రికేయ మిత్రులు,విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. గతంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలలో ఉద్యమాలు చేసిన విద్యార్థులు అందరు కూడా కలిసి రావాలని కోరారు."మన భూమి - మన హక్కు" అనే నినాదంతో ప్రతి ఉద్యమకారుడు ఈ పోరాటంలో భాగస్వామి కావాలని, ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని చెన్నమల్ల చైతన్య స్పష్టం చేశారు. తదనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్ల ఉంటేనే స్థానికత వర్తిస్తుందని అనవసరంగా తెలంగాణ ప్రాంతాన్ని రెండో రాజధానిగా చేసే ప్రయత్నంలో కుట్ర లో భాగమే మీ స్థానికత అంశాన్ని లేవనెత్తినని కచ్చితంగా దానిని సుప్రీంకోర్టుకు వెళ్లి పిటిషన్ వేసి వెనక్కి తీసుకునే కాంగ్రెస్ ప్రభుత్వం చేయాలని తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలోజంగా అపర్ణ, పుల్ల మల్లేష్ యాదవ్ రమేష్ గౌడ్ , సబ్బు నాగరాజు కొండపాక రాకేష్ , అఖిల్, రాకేష్, వంశీ ,రాజు, ఐశ్వర్య, రవళి ,స్రవంతి శ్రీకాంత్ ,వసరం,రోహిత్, శ్రీకాంత్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




**జనసైన్యం సిటి**
దేశంలో లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. శివ కుమార్ విమర్శించారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఏడాది కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని మరింత పెంచుతోందన్నారు.ప్రధానమంత్రి ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, రైల్వే, బ్యాంకింగ్, రక్షణ రంగాల్లో లక్షలాది ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకపోవడం వల్ల యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం చేయడం వల్ల ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేసి, పారదర్శకమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటేష్, గణేష్, భూమేష్ ,చిన్ను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**జనసైన్యం సిటి**
మాజీ ప్రధాని, భారత రాజకీయ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయుడు పీవీ నరసింహారావు గారి 105వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని పీవీ జ్ఞానభూమి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్, అనిల్ కుమార్ యాదవ్ తదితర ముఖ్య నేతలతో కలిసి పీవీ నరసింహారావు గారి సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి వారి సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, దేశ ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు పీవీ నరసింహారావు గారని, ఆయన చేసిన సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ మరువలేరని పేర్కొన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మహానేతగా పీవీ నరసింహారావు చిరస్థాయిగా గుర్తుండిపోతారని అన్నారు.

# బాధ్యత ఎవరు వహిస్తారు



**జనసైన్యం సిటి**
చొప్పదండి జాతీయ రహదారి అయినటువంటి కరీంనగర్ టు మంచిర్యాల ప్రధాన రహదారిలో చొప్పదండి పట్టణంలో ప్రతిష్టాత్మకంగా అత్యంత నూతనంగా నియమిస్తున్న సెంటర్ లైటింగ్ రోడ్డు వెడల్పు పనులలో భాగంగా రహదారి మధ్యలో ఉన్నటువంటి రెండు విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడం పట్ల మాజీ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి స్పందించారు గతంలో సామాజిక మాధ్యమాలలో ప్రముఖ దినపత్రికలలో ఈ విషయాలు పలువురు ప్రస్తావించిన ఎలాంటి స్పందన లేదు వాటిపై తక్షణ చర్యలు తీసుకోవడం పట్ల నిర్లక్ష్యం వ్యవహరించడానికి ఆయన తీవ్రంగా ఖండిస్తున్నాడు అనుకోని పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. అనుకోకుండా ఏదైనా జరిగినప్పుడు తప్పనిసరిగా పట్టణ మున్సిపల్ కమిషనర్, విద్యుత్ శాఖ అధికారులు, లేదా రోడ్ కాంట్రాక్టర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ వెంటనే స్తంభాలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులది అని తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం



**జనసైన్యం సిటి**
దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా భారత ప్రభుత్వం చేపట్టిన ఉచిత పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న పోలియో చుక్కల పంపిణీ నిర్వహణలో శాతవాహన లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు రీజియన్ చైర్మన్ లయన్ వడపకాపురం జగదీశ్వరాచారి చొరవతో వైద్య సిబ్బందికి ఉచితంగా 600 విజిటెబుల్ బిర్యానీ, పెరుగు, మంచి నీటి బాటిల్స్ అందించడం ప్రశంసనీయమని అదనపు డిఎంహెచ్ఓ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్: సుధ రాజేంద్ర కొనియాడారు. ఈ రోజు బుట్టి రాజారాం కాలనీ రూరల్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పోలియో చుక్కల పంపిణీ సిబ్బందికి ఆహారపు ప్యాకెట్లు, మినరల్ వాటర్ బాటిల్స్, పెరుగు ప్యాకెట్లను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఐదేళ్ల లోపు పిల్లలకు పెండు తుక్కు పోలియో టీకా మందుతో జీవితకాల రక్షణ కలుగుతుందని అంటూ, ఈ సందర్భంగా అందరూ తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలియో రహిత కరీంనగర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆహార ప్యాకెట్ల దాత ప్రాంతీయ చైర్మన్ లయన్ వడుకాపురం జగదీశ్వరా చారి మాట్లాడుతూ ఇలాంటి అత్యంత పవిత్రమైన సేవా కార్యక్రమంలో సేవలు చేసే భాగ్యం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. దాదాపు రూ: 60,000 విలువైన 600 వెజిటబుల్ బిర్యానీ, మినరల్ వాటర్ బాటిల్స్, పెరుగు ప్యాకెట్లను అందించడం సదవకాశంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ ఇనుగుర్తి రమేష్, లయన్ డి తిరుపతి రెడ్డి, లయన్ ఎం మహేందర్, లయన్ ఎన్ వేణుగోపాల్, లయన్ ఎం ప్రవీణ్ కుమార్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ : అలేఖ్య, పల్స్ పోలియో సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టులతో నూతన ఎస్ఐ నరేష్ కుమార్ పరిచయ సమావేశం



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.
కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బదిలీపై వచ్చిన నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) నరేష్ కుమార్ ఆదివారం స్థానిక జర్నలిస్టులతో పరిచయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ఉదయం 11:30 గంటలకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ కుమార్ మాట్లాడుతూ, పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువయ్యేలా పని చేస్తుందని తెలిపారు. చట్టం, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, మీడియా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై జర్నలిస్టులతో చర్చించారు. అలాగే ప్రజలకు సంబంధించిన సమస్యలు, గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులు, పోలీసు శాఖతో సమన్వయం వంటి పలు అంశాలపై మీడియా ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకుని, పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. ఈ పరిచయ సమావేశంలో కొడిమ్యాల మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# దేవుడి గుడిలో కులం గోడలు! ఇదేనా తెలంగాణ?



**జనసైన్యం సిటి**
తిమ్మాపూర్ మండలం, కొత్తపల్లి గ్రామంలో, కరీంనగర్ జిల్లా, ఎల్లమ్మ బోనాల పండుగ సందర్భంగా దళితుల ఆలయ ప్రవేశాన్ని కొందరు అడ్డుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి డిమాండ్ చేస్తుంది.
గత మంగళవారం రాత్రి గ్రామంలో ఎల్లమ్మ బోనాల ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా దళితులు సంప్రదాయ పద్ధతిలో బోనాలు తీసుకొని ఆలయానికి వెళ్లారు. అయితే ఆలయంలోకి ప్రవేశించే సమయంలో గౌడ కులానికి చెందిన కొందరు వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ వారిని అడ్డుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో దళితులు గుడి ఆవరణలోనే బోనాలు సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఆలయ ప్రవేశం నిరాకరించడం వల్ల తాము మానసికంగా క్షోభకు గురైనట్లు వారు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ విషయమై స్పందించిన ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూ "దేవాలయాల్లోకి అందరికీ ప్రవేశం ఉంది. కుల వివక్ష చూపడం చట్టరీత్యా నేరం."దారుణం, అమానవీయం, రాజ్యాంగాన్ని కాలరాసిన చర్య" దేవుడికి మొక్కు చెల్లించుకోడానికి బోనాలతో వచ్చిన మన దళిత సోదరులను గౌడ కులస్తులు గుడి బయటే నిలిపేశారు! "మీరు లోపలికి రావద్దు" అంటూ కులం పేరుతో బూతులు తిట్టి, అవమానించి, వెనక్కి పంపారు! దేవుడి ముందు అందరూ సమానమే అని చెప్పే ఈ దేశంలో, గుడి తలుపులు కొందరికే తెరుచుకుంటాయా?
దళితులు మనుషులు కాదా? వాళ్ల బోనం బోనం కాదా? బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరపాలి" అని కోరారు. జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు ఈ ఘటనపై స్పందించి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు మిట్టపల్లి సతీష్ కుమార్, ఇదూనూరి చిరంజీవి, బహుజన నాయకులు అంజి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

1. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన కుల దురహంకారులను తక్షణమే అరెస్ట్ చేయాలి!
2. SC/ST అట్రాసిటీ కేసు పెట్టి జైలుకు పంపాలి!
3. కలెక్టర్, SP వెంటనే స్పందించి దళితులకు న్యాయం చేయాలి!

ఊరుకుంటే ఇంకా తొక్కేస్తారు! కదలిరండి... ప్రశ్నించండి... పోరాడండి!

## కుందేళ్ళ వెంకటి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి.



**జనసైన్యం సిటి**
బొమ్మనపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ వెంకటి తన తుది శ్వాస విడిచే వరకు సిపిఐ పార్టీలో కొనసాగారని ఆయన మృతి సిపిఐకి వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఐ నేతలతో కలిసి వెంకటరెడ్డి కుందేళ్ళ వెంకటి కుటుంబాన్ని పరామర్శించి వెంకటి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటి చిన్నతనం నుండే భారత కమ్యూనిస్టు పార్టీ లో చేరారని,పార్టీ పట్ల అంకిత భావంతో ఉండేవాడని ఎవరెన్ని పార్టీలు మారినా ఆయన మాత్రం చివరి శ్వాస విడిచే వరకు ఎర్రజెండాను వీడలేదని,ప్రజా సమస్యలపై సిపిఐ నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని,పార్టీ బలోపేతం కోసం గ్రామంలో కృషి చేశాడని అలాంటి క్రమశిక్షణ కలిగిన వెంకటి మృతి చెందడం అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు వెంకటరెడ్డి ధైర్యం చెప్పారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వెంకటి కి ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారని వారు ఇంకా చదువుకుంటున్నారని, వారు నివసిస్తున్న ఇల్లు కూడా శిథిలావస్థలో ఉందని,వారికి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్, గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, అందె చిన్న స్వామి, బూడిద సదాశివ, సిపిఐ,గ్రామ కార్యదర్శి అందె సంపత్,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపురెడ్డి, శ్రీసిపిఐ సీనియర్ నాయకులు బండారుపెల్లి తిరుపతి,తాళ్ళపెల్లి చంద్రయ్య,ఎలగందుల రాజు, గందె కొమురయ్య, గంట వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వైద్యుల అంజన్ కుమార్

**జనసైన్యం సిటి**
పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా 26వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ స్థానిక సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు టీఎన్ఆర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ స్వయంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తిర్మలాపూర్ గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం



**జనసైన్యం సిటి**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగ ఆది వారం రామడుగు మండలం తిర్మలాపూర్ గ్రామంలోనీ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ మరియు బా జ పా మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ పోలియో చుక్కలు వేయడం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల వయసులోపూ ఉన్న ప్రతిఒక్కరికి పోలియో చుక్కలు వేయడం తప్పని సరి అనితెలిపారు.అత్యంత భయంకరమైన పక్షవాతం వంటి వ్యాధి నుండి రక్షించు కోవదానికి ఈ రెండు చుక్కలు అవసరమని తెలిపారు.కార్య క్రమంలో, డాక్టర్ మౌనిక ఆశ వర్కర్ సులోచన ,శంకరమ్మ, అంగన్వాడీ టీచర్ సాజిద తస్నీం నాయకులు పాదం వెంకటేష్ పిల్లలు తది తరులు పాల్గొన్నారు.

## రేణికుంటలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఎలుక అంజనేయులు

**జనసైన్యం సిటి**



రేణికుంట గ్రామంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఐదు సంవత్సరాల లోపు చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమాని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను తప్పనిసరిగా పోలియో బూత్‌లకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలాని,ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా అందరూ సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలాని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య, కనపర్తి చంద్రశేఖర్ బావండ్ల ప్రవీణ్, G N M పద్మ ఆశాకార్యకర్తలు, ఎలుక విజయలక్ష్మి కర్ర అరుణ అంగన్‌వాడీ సిబ్బంది, నల్లాల రజిత ల్యాగల స్వరూప గ్రామ గ్రామ పెద్దలు పండుగ బాలరాజ్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేయి మాటలకు తత్సమానం ఒక ఫోటో మాత్రమే

**డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి**

**(29 జూన్ "జాతీయ కెమెరా దినోత్సవం" సందర్భంగా)**

ఫోటోలు తీసే సాధనాన్ని కెమెరా అన్నాం. నేడు



మన స్మార్ట్‌ఫోన్‌లో కూడా కెమెరాను దాగి ఉంది. మన డ్రాయింగ్ రామ్‌ల్లో గోడలకు వేడాడే మన చిన్నపాటి ఫోటోలు, ముఖ్య సంఘటనలను వ్యక్తం చేస్తున్న చిత్రాలు, చారిత్రక వారసత్వ ఆధ్యాత్మిక చిత్రాలు మనల్ని దశాబ్దాల వెనక్కి తీసుకు వెళతాయి, మన తీపి గుర్తులను ఆల్బమ్‌లో దాస్తూ మనకు గత స్మృతులను గుర్తు చేస్తాయి. 'ఫోటోగ్రఫీ' అనగా 'వెలుతురుతో రాయడం' అని అర్థం. అలాగే 'కెమెరా అబ్స్కురా' అనగా 'చీకటి గది' అని అర్థం. ఒక్క ఫోటో తిరుగులేని సాక్షిగా నిలబడుతుంది. ఒక్క ఫోటో గత చరిత్రను కళ్లకు కడుతుంది. ఫోటోలు తీయకుండా ఏ శుభకార్యం జరగదంటే అతిశయోక్తి కాదు. నేడు మన అరచేతిలోని స్మార్ట్‌ఫోన్ కెమెరా అనుక్షణం మన నిత్య నేస్తమై, సెల్ఫీలు తీసుకునే అలవాటును చేస్తున్నది.

### కెమెరా ఆవిర్భావ చరిత్ర:

1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో ఫోటోగ్రఫీ, కెమెరా చరిత్ర ప్రారంభం అయ్యింది. 1839లో 'లూయిస్ జాఖీస్ డగ్యూరె' కృషితో వెలిసిపోని తొలి ఫోటోను తీయడం జరగడంతో ఆయన్ని 'ఫోటోగ్రఫీ పితామహుడు'గా పిలవడం జరుగుతున్నది. ఫోటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫోటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనల ఫలితంగా 1888లో ప్రథమ 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్‌లో 'కానన్' కెమెరా తయారు చేయబడింది. 1989లో తొలి 'డిజిటల్ కెమెరా'ను 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా తయారు చేసి మార్కెటింగ్ చేయడం జరిగింది. 2010లో 'డిజిటల్ వీడియో కెమెరా' అందుబాటులోకి వచ్చింది. ఫోటోల ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ పౌరసమాజం ప్రతి ఏట 29 జూన్‌న "జాతీయ కెమెరా దినోత్సవం (నేషనల్ కెమెరా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది.

### స్మార్ట్ ఫోన్ రాకతో కెమెరా మనుగడ ప్రశ్నార్థకం :

వేడుకల్లో సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను దోచేసి దాచుకోవడం, నేర ఘటనలకు సాక్ష్యంగా నిలవడం, మన పూర్వీకుల ముఖాలను మనకు చూపించడం, చారిత్రాత్మక ఘటనలు ఫోటోల రూపం నిక్షిప్తం కావడం, ప్రధాన సన్నివేశాలను భావితరాలకు అందించడం లాంటి అనేక బహుళ ప్రయోజనాలను కెమెరా తీసిన ఫోటోలు కలిగి ఉంటాయి. నేడు స్మార్ట్‌ఫోన్ రాకతో కెమెరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, ఫోటోగ్రఫీ చంటోడికి కూడా అర్థం అవుతున్నది. బక ఛాయాచిత్రం వేల భావాలను ప్రతిబింబిస్తుంది. కెమెరాతో ఫోటోలు తీయడం అనేది ఒక అద్భుత కళ. అలాంటి కళాకారులు తీసిన ఫోటోలకు వేల లక్షల రూపాయలు కూడా వెచ్చించి తీసుకోవడం జరుగుతుంది. నేడు డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం, వాటికి అదనపు రంగులు అద్దడం, క్షణాల్లో సామాజిన మాధ్యమ వేదికగా వేల మందికి పంపించడా సర్వసాధారణం అవుతున్నది. జాతీయ కెమెరా దినోత్సవం వేదికగా ఫోటోగ్రఫీ పోటీపడలేదు. నిర్వహణ, కెమెరా ప్రాధాన్యాన్ని వివరించడం, కెమెరా రూపకర్తలను స్మరించుకోవడం, కెమెరా నైపుణ్య మెలకువలు తెలుసుకోవడం, కెమెరా/ఫోటో వెనుక దాగిన చరిత్రను నెమరు వేసుకోవడం లాంటి కార్యక్రమాలను చేయవచ్చు.

2017 నాటికే దాదాపు 1.2 ట్రిలియన్ల డిజిటల్ ఫోటోలు అందుబాటులో ఉండవచ్చని అంచనా. ఉత్సవాలు, పండుగలు, శుభకార్యాలు, పర్యాటక సమయాలు, ముఖ్య ఘటనలు లాంటివి జరిగినపుడు ఫోటోలు తీసుకోవడం నిత్యకృత్యం అయ్యింది. అలాంటి కెమెరాలను వాడుకుంటూ, ప్రయోజనాలను పొందుతూ, మానవాళి ప్రగతికి బాటలు వేస్తూ ముందుకు సాగుదాం. మనదైన కెమెరాకు తగు మర్యాదను ఇద్దాం.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



## వెంకటరావుకు జన్మదిన శుభాకాంక్షలు



## డాక్టర్ ఆకుల శైలజకు జన్మదిన శుభాకాంక్షలు



## సమతకు జన్మదిన శుభాకాంక్షలు

# సీసీ రోడ్డు, సీసీ డ్రైయిన్ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 31వ డివిజన్ కాన్పూర్ దుర్గమ్మ గడ్డ రోడ్ నెం.11 వద్ద రూ.15 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నగరపాలక సంస్థ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోనే పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు గారు, 31వ డివిజన్ కార్పొరేటర్ ముఖద్దర్ హుస్సేన్ గారు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని కోరారు. ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు ,డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ , అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ , జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నగరంలోని 2వ డివిజన్ తీగలగుట్టపల్లి బస్తీ దవాఖానలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, ఏఎన్ఎం స్వర్ణలత, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్' కార్యక్రమాన్ని వీక్షించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**జనసైన్యం సిటి**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని కరీంనగర్ నగరంలోని 23వ డివిజన్ సీతారాంపూర్ లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు మన్ కీ బాత్ ద్వారా దేశ ప్రజల్లో సామాజిక బాధ్యత, సేవా భావం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, యువత భాగస్వామ్యం వంటి అంశాలపై నిరంతరం చైతన్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ప్రధాని ఇచ్చే సందేశాలు అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాదం శివరాజ్, 23వ డివిజన్ బూత్ అధ్యక్షులు (B L Aలు), బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ విధంగానూ సమర్ధించలేని భారత (మోదీ) విదేశాంగ విధానం.



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.

భారత విదేశాంగ విధానాన్ని ఎవరు రూపొందిస్తారు అన్నది పెద్ద అనుమానంగా తయారైంది. మోదీ నడవడిక చూస్తే మన విదేశాంగ విధానాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్దేశిస్తున్నారనిపిస్తోంది. ఒక వైపున ఇరాన్ అమెరికా సైనిక స్థావరాలున్న అనేక దేశాలపై క్షిపణుల వర్షం కురిపిస్తోంది. ఇజ్రాయెల్ మీద క్షిపణులతో దాడి చేస్తోంది. టర్కీ గగనతలంలోకి ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు నాటో కూటమి వైమానిక రక్షణ వ్యవస్థను నాశనం చేశాయి. ఒక్క చైనా కోసం తప్ప ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసేసింది. చైనా తమకు మద్దతిస్తున్నందు వల్ల చైనా నౌకలను మాత్రం అనుమతిస్తామని ఇరాన్ చెప్తోంది. ఇది మన దేశానికి అంత సానుకూల పరిణామం ఏమీ కాకపోవచ్చు. దీనివల్ల చమురు ఎగుమతులకు తీవ్ర విఘాతం కలగక తప్పదు. మన దేశంలో చమురు నిలవలు 25 రోజులకు మాత్రమే సరిపోతాయంటున్నారు. అయితే పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింఘ్ పురి షరా మామూలుగా ఈ మాటను ఖండిస్తున్నారు. ఇరాన్ మీద యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి హర్దీప్ పురి జాడ లేకుండాపోయారు. యుద్ధం మొదలై బుధవారం నాటికి అయిదు రోజులు. ఈ యుద్ధం త్వరగా ముగుస్తుందని ఇరాన్ ను సునాయాసంగా లొంగ దీయవచ్చునని ట్రంప్ మొదట భావించారు. కానీ ఇరాన్ ప్రతిఘటిస్తున్న తీరు చూస్తుంటే యుద్ధం దీర్ఘకాలమే కొనసాగేట్టు కనిపిస్తుంది. ఇజ్రాయెల్, ఇరాన్ దాడులు ముగిసిన తరవాత ఇరాన్ ప్రభుత్వంలోని ఎవరో ఒకరు అధికారం చేపట్టడం మంచిదని ట్రంప్ అంటున్నారు. ఒకవేళ అదే నిజమైతే ఇరాన్ అధినేత అయతుల్లా ఖామేనీని హతమార్చడంతో ఇజ్రాయెల్, అమెరికా కసితీరి ఉండాలి. కానీ అదే సమయంలో యుద్ధం కొనసాగిస్తున్న రెండు దేశాలూ ఇరాన్ లో అధికారం మారాలని ముందు నుంచి చెప్తూనే ఉన్నాయి. అంటే ఇరాన్ లో అమెరికా చెప్పుచేతుల్లో ఉండే ప్రభుత్వం నెలకొనే దాకా వారిద్దరూ నిద్రపోయేట్టు లేరు. ఈ యుద్ధం వల్ల పశ్చిమాసియాకు నష్టం కలిగించడమే కాక భారత్ కు కూడా కష్టాలు తప్పవు. ఇండియా, చైనా దేశాల ఎదుగుదలను నిలవరించడానికే అమెరికా యుద్ధానికి మరింత ఆజ్యం పోస్తోందని ఇరాన్ దౌత్యవేత్త మజీద్ హకీం ఇలాహీ అంటున్నారు. ఇరాన్ లో ఇప్పటికి దాదాపు 800మంది యుద్ధానికి బలయ్యారు. ఇరాన్ మీద జరుగుతున్న యుద్ధం కేవలం భౌగోళిక రాజకీయ ఘటన మాత్రమే కాదు. చమురు దిగుమతి చేసుకునే దేశాలన్నింటికీ సంకటమే. మన దేశంలో చమురు మార్కెట్లు, రసాయనిక ఎరువుల సరఫరా, నౌకాయానం, శీతోష్ణ స్థితి, పరిరక్షణ లక్ష్యాలు మొదలైన అనేక అంశాల మీద యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. చమురు దిగుమతికి సంబంధించిన ఏ ఆటంకం అయినా మన ఆర్థిక వ్యవస్థను కుంగదీస్తుంది. చమురుకు బదులు విద్యుత్తు, తరగని ఇంధనం మొదలైనవన్నీ శీతోష్ణ స్థితి పరిరక్షణలో మన లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయి. మరీ మాట్లాడితే భద్రతకు కూడా ముప్పు ఉండవచ్చు. మనకు అవసరమయ్యే ముడి చమురులో 85-90 శాతం దిగుమతి చేసుకుంటాం. ఇందులో చాలా భాగం హోర్ముజ్ జలసంధి ద్వారానే రావాలి. చమురు ధర బ్యారెల్ కు పది డాలర్లు పెరిగినా అది మనకు మోయలేని భారమే. ఇంధనం, రవాణా, పెట్రో రసాయనాల ధరలు అమాంతం పెరిగిపోతాయి. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ మీద అధర్మ యుద్ధం ప్రారంభించినా మన "విశ్వగురువు" మోదీ మౌన ముద్రలోనే ఉంటారు. పైగా అమెరికా సైనిక స్థావరాల మీద ఇరాన్ దాడులు చేస్తే దాన్ని విశ్వగురువు సహించలేడు. పైగా ఆ దేశాలకు సానుభూతి తెలియజేశారు. అంటే ఇరాన్ మీద యుద్ధం సబబైందేనని విశ్వగురువు భావన. 2020లో ఓ ఇరాన్ కమాండర్ ను మరో దేశంలో డ్రోన్ దాడితో హతమారిస్తే విశ్వగురువు ఇదేమని అడగనే లేదు. అది ఇరాన్ సార్వభౌమాధికారాన్ని కాలరాయడమే. ఇజ్రాయెల్ పాలస్తీనా మీద మారణహోమం కొనసాగించినా మన విశ్వగురువు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కాల్పుల విరమణను ఇజ్రాయెల్ అనునిత్యం ఉల్లంఘించినా విశ్వగురువు మాట్లాడరు. పైగా యుద్ధం ప్రారంభం కావడానికి రెండు రోజుల ముందు ఇజ్రాయెల్ కు వెళ్లి వచ్చారు. రెండు దేశాలు కలిసి విడుదల చేసిన సంయుక్త ప్రకటన ఏదీ లేదు. అలాంటప్పుడు "విశ్వగురువు" ఇజ్రాయిల్ వెళ్లి ఏం సాధించుకొచ్చినట్టు!? స్వతంత్ర దేశమైన వెనిజులా అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను అమెరికా అపహరించుకు వెళ్లినా విశ్వగురువు నోరు తెరవలేదు. అమెరికాలో సరైన పత్రాలు లేకుండా ఉన్న భారతీయులను ట్రంప్ కాళు చేతులు కట్టేసి అమెరికా సైనిక కార్గో విమానాల్లో కుక్కి పంపినప్పుడూ విశ్వగురువుకు ఏ మాత్రం అవమానంగా




భావించలేదు. ఇదేమిటని ప్రశ్నించలేదు. చిన్నపాటి నిరసనో, ఖండనో లేదు. మన మీద ట్రంప్ అడ్డగోలు సుంకాలు విధించినప్పుడూ విశ్వగురువు నోరు తెరిచే సాహసం చేయలేదు. పైగా సాష్టాంగ పడిపోయారు. పెంచిన సుంకాలను తరవాత కొంత తగ్గించి ఉండొచ్చు. కానీ అంతకు ముందుకన్నా ఎక్కువే (18 శాతం). అదీకాక అమెరికా మీద మనం ఒక్క రూపాయి సుంకం కూడా విధించం (జీరో ట్యాక్స్) . భారత్ విశ్వగురువు అవుతుందని, నాగరికతలో మనమే ప్రపంచానికి గురువులమని, వివేకం, శాంతి, సామరస్యాలను అందించే సత్తా మనకు మాత్రమే ఉందని విశ్వగురువు అలసట లేకుండా చెప్తూనే ఉంటారు. నిరంకుశంగా స్వతంత్ర దేశాల మీద అమెరికా విరుచుకుపడితే విశ్వగురువు నోట మాటే పెకలదు. మనమే విశ్వగురువులం అని ఢంకా బజాయించి చెప్పినా కీలక సమయాల్లో మోదీ మౌనంగా ఉండిపోతారు. మోదీ ఎదుట ఉన్న మైక్రోఫోన్లు పలకవు. ఇది దౌత్యపరమైన మౌనం కాదు. దశాబ్దాల నుంచి మనం

ఏ విలువల కోసమైతే పాటు పడ్డామో వాటన్నింటినీ పాతరేయడమే. ఒకప్పుడు భారత అధినేతలు మాట్లాడితే అది సింహ గర్జనలా ప్రతిధ్వనించేది. సామ్రాజ్యవాదానికి లొంగే ప్రసక్తే లేదని దిక్కులు పిక్కటిల్లేలా మన నాయకులు ప్రకటించేవారు. అలీనోద్యమ నిర్మాతగా, ప్రవక్తగా అద్వితీయమైన పాత్ర పోషించిన ఘనత మనది. పలస్తీనా నడిగడ్డలో అక్రమంగా ఇజ్రాయెల్ ను ఏర్పాటుచేస్తే గట్టిగా వ్యతిరేకించిన దేశం ఇది. దక్షిణాఫ్రికాలో జాతి వివక్షను తూర్పార పట్టాం. మానవ గౌరవానికి ఎక్కడ ప్రమాదం ఎదురైనా నిటారుగా నిలబడి ఎదిరించిన దేశం ఇది. కానీ మోదీ హయాంలో ఇప్పుడు అన్నింటికీ మౌనమే వహిస్తాడు. లేదా పూర్తిగా ట్రంప్ కు లొంగిపోవడమే. కాకపోతే దురాక్రమణకు పాల్పడే యుద్ధోన్మాదులను సమర్థించడమే. విశ్వగురువు మోదీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. ఈ లొంగుబాటు దేనికోసం? మోదీ ప్రధాన మంత్రి హోదాలో "భారత వెన్నెముకను విరిచేశారు" . ఈ లొంగుబాటు, ఈ మౌనం హఠాత్పరిణామాలేమీ కాదు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడే తన వ్యక్తిగత వెన్నెముకతో పాటు... భారత దేశ పరువు, ప్రతిష్టలను మోదీ అమెరికాకు (ట్రంప్) కు తాకట్టు పెట్టేశారు. చివరకు భారత సరుకుల రవాణా చేసే నావలపై స్పష్టంగా భారత జెండా ఎగురుతున్నా... అమెరికా ఉద్దేశపూర్వకంగా బాంబులతో దాడిచేసి హర్మోజ్ సమీపంలో మన నౌకాదళ సిబ్బందిలో ముగ్గురి ప్రాణాలు తీసింది. దీనికి కూడా మోదీ మోనం పాటించారు. కనీసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ కు సారి కూడా చెప్పలేదు. మోదీ నోరు తెరిచి భారత్ తరపున గట్టిగా ఎదిరించి మాట్లాడ లేదు. ఇదే పని భారత్ అమెరికా నౌకాదళం పై దాడి చేస్తే ఊరుకునేదా? కనీసం మన నౌకాదళ సిబ్బంది కుటుంబ సభ్యులకు క్షమాపణలు కానీ నష్ట పరిహారం కానీ మోదీ స్వయంగా డిమాండ్ చేయలేదు. ఇంత చేవచ్చిన ప్రధాని భారత దేశంలోనే కాదు. ప్రపంచంలో ఎక్కడా కనిపించరు. మొన్న ఇటలీ ప్రధాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను తనతో ఫొటో దిగడానికి తొందర పడింది అని ట్రంప్ కామెంట్ చేయగానే ఆడ సివంగిలా ట్రంప్ కు ఘాటుగా సమాధానం ఇచ్చింది. ఆదేశ ప్రతిపక్ష సభ్యులు కూడా ఆమెకు మద్దతుగా నిలిచారు. 146 కోట్ల ప్రజలకు 3 సార్లు భారత ప్రధానమంత్రిగా నిలిచిన మోదీ ఇంత పిరికివాడుగా ఎందుకు వ్యవహరిస్తున్నాడు? ఇందుకు మోదీకి సంబంధించిన , లేదా అతనికి సన్నిహిత మిత్రులకు సంబంధించిన ఏవో వ్యక్తి గత గుట్టు, సమాచారం , ఆధారాలు బలమైనవి బహుశా ట్రంప్ దెగ్గర ఉండి ఉంటాయి. అందుకే మోదీని అంతర్జాతీయ మీడియా ముందు అనేక సార్లు వ్యక్తి గతంగా అవమానం చేస్తూ వ్యాఖ్యలు చేసినా... మోదీ నోరు మెదపలేదు లేదు. పైగా తాను తలచుకొంటే మోదీని ఐదు నిమిషాల్లో గద్దె దింపుతా అని కూడా ట్రంప్ బాహాటంగా ప్రకటించాడు. అయినా ట్రంప్ ముందు మోదీ నోరు పెగలదు. ఈ అవమానం కేవలం మోదీకి వ్యక్తి గాయమైంది అయితే కావచ్చు. కిడ్నీ ఇది భారత దేశ ప్రధానమంత్రికి సంబంధించిన పరువు ప్రతిష్టల సమస్య. బీజేపీ లో, మోదీ అంధ భక్తుల కూడా ఈ విషయంలో ఏమీ మాట్లాడరు. కనీసం బీజేపీ మాతృ సంస్థ ఆరెస్సెస్ కూడా ఎందుకు మాట్లాడటం లేదు? వీళ్ళ చెప్పే శ్రీరంగ నీతులు...దేశ భక్తి..అంతా ..హుళ్ళక్కీనేనా!? భారత దేశం ప్రజలు, మేధావులు, భారత ప్రధాన మీడియా కూడా ఈ విషయంలో క్షుణ్ణంగా అధ్యయనం చేసి సమాధానం చెప్పాలి.



## రన్నింగ్ కాలమ్



తెలంగాణ భాషను
తెర్లుచేస్తున్న ఆంధ్రోల్లు
ఇంట్ల ఉండనిచ్చినా
నెనరు లేని పిచ్చోల్లు

దొబ్బుడుతప్ప లేదుగా
ఇచ్చుకుంట వాయినం
అప్పుడే మర్శిపోయినవ
ఇచ్చిన ఇడుపుకాయితం

-పెనుగొండ బసవేశ్వర్..

## ఇల్లంతకుంటలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



**జనసైన్యం సిటి**

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను గ్రామ సర్పంచ్ M .రాజు సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ M .రాజు మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి సుశీల, మామిడి శ్రీనివాస్, చేరాల వంశీకృష్ణ, అంతటి శ్రీకాంత్ గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తీగల పుష్పలత, నాయకులు కొట్టె వెంకన్న, ఆకుల చంద్రయ్య, కునబోయిన దేవయ్య, మామిడి రజినీకాంత్, ఎర్రోజు రవితేజ, (H E O) వెంకటరమణ, ( A N M) స్వప్న, ఆశా వర్కర్లు లక్ష్మీ, .లక్ష్మీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



**జనసైన్యం సిటి**

రామడుగు మండలం వెదిర గ్రామ శ్రీ వినాయక రెడ్డి సంక్షేమ సంఘం నూతన పాలకవర్గాన్ని సంఘం సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం భవనంలో నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా వంగల సంతోష్ రెడ్డి ,గౌరవాధ్యక్షులుగా వంచ రాజిరెడ్డి ,ఉపాధ్యక్షులుగా వంచ రాంగోపాల్ రెడ్డి, రాళ్ల బండి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కోతి శ్రీనివాస్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి కోశాధికారిగా రాళ్ల బండి చంద్రశేఖర్ రెడ్డి ప్రచార కార్యదర్శిగా వంచ మధు రెడ్డి కార్యవర్గ సభ్యులుగా వంగల రమణారెడ్డి, రాళ్ల బండి తిరుపతిరెడ్డి, కురుకండ్ల లచ్చిరెడ్డి ,మావురం వెంకటరెడ్డి ,వంచ హనుమంత రెడ్డి, వంచ అంజిరెడ్డి ,వంగల రాంగోపాల్ రెడ్డి లతోపాటు పలువురిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించారు. అలాగే కరీంనగర్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ బి రెడ్డి ప్రేమ్ సాగర్ రెడ్డి లతోపాటు పలువురు రెడ్డి సంఘానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగులను సంఘం పెద్దలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిల్లా తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి, రాళ్ల బండి గోపాల్ రెడ్డి, రాళ్ల బండి వెంకటరెడ్డి, వంచ కిష్టారెడ్డి, రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి, వంగల భూమి రెడ్డి లతోపాటుగా పలువురు పాల్గొన్నారు.

## రైతుబంధు పథకానికి కోత్తవారికీ అవకాశం




**జనసైన్యం సిటి**

కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతుబంధు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా జున్ 15వ తేదీ లోపు కొత్త పట్టాదారు పాస్బుక్ పొందిన రైతులందరూ రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించినట్లు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్ పెర్కోన్నారు. అదివారం ఎఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇస్తున్న రైతుబంధు పథకం సమర్పణకు జూలై 5 తేదీ లోపు దరఖాస్తులు సమీప వ్యవసాయ విస్తరణ అధికారులకు సంబదిత అదార్ కార్డు, రైతుపాసుపుస్తకం,బ్యాంకు ఖాత జిరాక్స్ పత్రలు సమర్పించాలన్నారు. మండల రైతులు అవకాశాన్ని వినియోగించుకొని రైతుబంధు పొందాలని ఎఓ సూచించారు.

## గణాంకశాస్త్ర పితామహుడు - ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్

డా: మధుసూదన్ రెడ్డి బుర్ర

(29 జూన్ "జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం" సందర్భంగా)




భారతీయ ప్రఖ్యాత గణాంకశాస్త్ర పరిశోధకులు, నిపుణులు అయిన ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ జన్మదినం 29 జూన్ సందర్భంగా ప్రతి ఏట భారత దేశవ్యాప్తంగా "జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం (నేషనల్ స్టాటిస్టిక్స్ డే)" నిర్వహించడం 2007 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రభుత్వ పాలసీల రూపకల్పన, ప్రణాళికలు వేయడం, అభివృద్ధికి ఊతం ఇవ్వడంలో గణాంకశాస్త్ర ప్రయోజనాలను రుజువు చేసిన మహా ఘనుడిగా ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్‌కు ప్రత్యేక పేరు ఉంది. 29 జూన్ 1893న కొల్‌కతాలో జన్మించిన ప్రశాంత చంద్ర మహలనోబిస్ గణాంకశాస్త్ర పరిశోధకుడిగా ప్రపంచ ఖ్యాతిని గడించాడు. భారత ప్రభుత్వం చేపట్టిన పంచవర్ష ప్రణాళికల రూపకల్పనతో పాటు దాని అమలులో గణాంకాల ప్రాధాన్యాన్ని రుజువు చేస్తూ ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ చేసిన సేవలకు జవహర్‌లాల్ నెహ్రూ సహితం మంత్రముగ్ధుడు కావడం ఆశ్చర్యకరం.

### జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం-2026:

జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం-2026 ఇతివృత్తంగా "పారిపాలనా గణాంకాల లోతైన ప్రయోజనాల గుట్టు విప్పడానికి కృషి చేయడం (అన్‌లాకింగ్ ది పొటెన్షియల్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ డాటా)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం వల్ల ప్రభుత్వ పాలన, పాలసీలు చేయడం, అభివృద్ధికి తోడు అవడం జరుగుతోంది. ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ చొరవతో 1931లో "ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్‌ను స్థాపించడంతో పాటు తర్వాత నేషనల్ సాంపుల్ సర్వే సంస్థను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ గణాంకశాస్త్ర దినోత్సవం వేదికగా సెమినార్లు, కార్యశాలలు, చర్చలు, ఉపన్యాసాలు, క్విజ్‌లు, వ్యాస రచన పోటీలను నిర్వహిస్తూ యువతను, గణాంకశాస్త్ర ప్రొఫెషనల్స్‌ను గణాంకశాస్త్రం వైపు ఆకర్షించడం జరుగుతుంది. నేడు గణాంకశాస్త్రాన్ని ఉపయోగిస్తూ వ్యవసాయం, వైద్య ఆరోగ్యం, విద్య, పర్యావరణం, ఆర్థిక రంగాల్లో ప్రగతి నమోదు చేసుకోవడం పరిపాటి అయ్యింది.

భారత ఆధునిక గణాంకశాస్త్రానికి పునాదులు వేసిన ఆచార్య ప్రశాంత చంద్ర మహలనోబిస్ సేవలను గుర్తు చేసుకోవడం మన కనీస కర్తవ్యం. నేటి డిజిటల్ యుగంలో గణాంకాల ప్రయోజనం వెలకట్టలేనిది. దేశ సామాజిక ఆర్థిక ప్రగతిలో గణాంకశాస్త్ర పాత్రను గమనిస్తూ "డాటాను ఒక కొత్త తైలం (డాటా ఈజ్ ఏ న్యూ ఆయిల్)"గా భావిస్తూ, పారదర్శక సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేయాలి. దేశ సుస్థిరాభివృద్ధిలో గణాంకశాస్త్ర అనువర్తనాలను ప్రయోగించాలి.

## శక్తి కేంద్రం ఇన్చార్జిలకు, బూత్ అధ్యక్షులకు,బీఎల్ఓ-2 లకు డిప్యూటీ మేయర్ దిశానిర్దేశం



**జనసైన్యం సిటి**

ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటరు జాబితా రూపకల్పన కోసం బీజేపీ శ్రేణులు, బూత్ స్థాయి నాయకులు నెల రోజుల పాటు అప్రమత్తంగా ఉండి పూర్తి స్థాయిలో పని చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్,మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపునిచ్చారు. శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, పార్టీ పరంగా నియమించిన బీఎల్ఓ-2 (B L O-2) లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశారు. పార్టీ నియమించిన ప్రతి దీూా-2, ప్రభుత్వ అధికారులైన దీూా (Booth Level Officer) లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనాలి. ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన వారందరికీ ఓటరు ఫారాలు అందజేసి, వాటిని తిరిగి సేకరించి అధికారులకు చేరేలా బాధ్యత తీసుకోవాలి. ఏ ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదు. ఓటరు జాబితాలో ఉన్న బోగస్ ఓట్లను, మరణించిన వారి ఓట్లను మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి ఓట్లను గుర్తించి వెంటనే తొలగించేలా అధికారులకు సహకరించాలి.పొరపాటున లేదా ఉద్దేశపూర్వకంగా విదేశీయులు లేదా భారతీయులు కాని వారు ఓటరు జాబితాలో ఉంటే, వారిని గుర్తించి ఆ ఓట్లను తొలగించేలా తగిన చర్యలు తీసుకోవాలి.ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమం ఒక నెల రోజుల పాటు కొనసాగుతుందని, కరీంనగర్ నగరంలోని అన్ని శక్తి కేంద్రాల ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు మరియు బీఎల్ఓ-2 లు సమన్వయంతో పని చేసి ఒక పర్ఫెక్ట్ ఓటరు జాబితా తయారీలో కీలక పాత్ర పోషించాలని సునీల్ రావు స్పష్టం చేశారు. బూత్ అధ్యక్షులు కూడా బీఎల్ఓ-2 లకు ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 135వ ప్రతిష్టాత్మక రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' ను 43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి-మొండయ్య,బూత్ అధ్యక్షులు,బీఎల్ఓ-2 లు బీజేపీ కార్యకర్తలతో కలిసి వీక్షించడం జరిగింది.



# పోలియో రహిత దేశంగా భారతదేశాన్ని నిలబెడదాం



**జనసైన్యం సిటి**
కరీంనగర్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి, నూరు శాతం పోలియో చుక్కలు వేసిన జిల్లాగా కరీంనగర్ కు పేరు తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావుపిలుపునిచ్చారు. నగరంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలను ఆయన సందర్శించి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి. మన చుట్టుపక్కల ఉన్న పొరుగు దేశాల్లో మళ్లీ పోలియో వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో, మన దేశంలోకి ఆ మహమ్మారి రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 41 లక్షల మంది చిన్నారులు పోలియో చుక్కలకు అర్హులుగా ఉన్నారు. కరీంనగర్ జిల్లాలో 91 వేల మంది పిల్లలు పోలియో చుక్కలకు అర్హులుగా గుర్తించబడ్డారు. జిల్లాలోని ఈ 91 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, 100 శాతం లక్ష్యాన్ని చేరుకున్న జిల్లాగా కరీంనగర్ ఆదర్శంగా నిలవాలి. కేంద్రాల్లో పోలియో. చుక్కలు వేస్తున్న వైద్య అధికారులు, రేపటి నుంచి ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో గొప్ప ఉద్దేశంతో, ఉచితంగా ఈ పోలియో చుక్కలను పంపిణీ చేస్తోంది కాబట్టి ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలి.ప్రజలందరూ వైద్య అధికారులకు సహకరించి చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు.
పోలియో రహిత భారతదేశంగా మనకున్న పేరును నిలబెట్టుకోవడంలో, అలాగే తెలంగాణను పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భీమా సౌకర్యాన్ని అందరూ వినియోగించుకోవాలి



**జనసైన్యం సిటి**
ఏ ప్రమాదాలు అనుకోని రావని తెలుసుకొని ఆపద సమయంలో మనం చేసిన భీమా మాత్రమే మనకు శ్రీ రామ రక్షగా నిలుస్తుందని విశ్రాంత ఎల్ఐసీ అధికారి, పూర్వ కరీంనగర్ డివిజన్ ఆల్ ఇండియా ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం పూర్వ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అన్నారు. ఈ రోజు లీడ్ ఇండియా నేయనల్ క్లబ్, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ భీమా దినోత్సవంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రతి కుటుంబం, మోటారు వాహనం, కంపెనీ, స్థిరాస్తులు, వ్యక్తులు తమకు అందుబాటులో ఉన్న భీమా కంపెనీల ద్వారా పాలసీలు విధిగా తీసుకొని వాటి నుంచి లబ్ధి పొందాలని అన్నారు. కార్యక్రమ నిర్వహకులు లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు, విపత్తులు, అనారోగ్యాలు, అనుకోని నష్టాలు, చివరకు అకాల మరణాలు సంభవించడం చూస్తున్నామని, అలాంటి సందర్భాల్లో మనం ముందు చూపుతో చేసిన భీమా పాలసీ మనకు రక్షణ గొడుగుగా నిలిచి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. లక్ష్మీకాంతం సతీమణి ఎల్ఐసీ ఉద్యోగి ఎం ఉదయకుమారిలను ఉద్యోగ విరమణ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఇదే సమావేశంలో ఎల్ఐసీ విశ్రాంత అధికారి ఎన్. లక్ష్మీకాంతం, డిఓ సత్యనారాయణ, మ్యాక్స్ ఇన్సురెన్స్ ఏజెంట్ ఎం మహేందర్‌లను ఘనంగా సత్కరించారు.

# ప్రైవేటు జూనియర్ కళాశాలల ఆఫిలియేషన్ (గుర్తింపు)వెంటనే పూర్తి చేయాలి



**జనసైన్యం సిటి**
రీజనల్ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి ఆంజనేయరావు వినతి.. బీసీ సంఘాల నేతలు. ప్రైవేటు జూనియర్ కళాశాలల ఆఫిలియేషన్ (గుర్తింపు)వెంటనే పూర్తి చేయాలి.విద్యా సంవత్సరం మొదలై 15 రోజులు గడిచిపోతున్న ప్రైవేటు జూనియర్ కళాశాలకు గుర్తింపు రాకపోవడంతో అయోమయంలో విద్యార్థులు ఉన్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు వెంటనే కళాశాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ , యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్ తో కలిసి ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి కి వినతి పత్రం సమర్పించారు.

# ఓడీల పేరుతో పాఠశాలకు డుమ్మా!

**జనసైన్యం సిటి**
యోగా శిక్షణ పేరుతో అధికారులను మచ్చిక చేసుకుంటూ, నిత్యం ఆన్ డ్యూటీల పేరుతో పాఠశాలకు డుమ్మా కొడుతూ తాను ఆడింది ఆట పాడింది పాటగా ఉద్యోగం చేస్తున్న ఓ వ్యాయామ ఉపాధ్యాయుని నిర్వాకంపై నేడు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సర్వత్ర చర్చనీయాంశం అయింది. ఇన్నాళ్లు జిల్లా విద్యాశాఖలోని డిప్యూటేషన్ అధికారి అండదండలతో పాఠశాలకు దూరమైతే మరోపక్క స్వతహగా జిల్లా కలెక్టర్ ఆ పాఠశాలకు వెళితే కానీ ఆ ఫిజికల్ డైరెక్టర్ దుమ్మాల విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 24వ తేదీన సిద్దిపేట జిల్లా కలెక్టర్ నారాయణరావుపేట ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న తోట సతీష్ అనే ఫిజికల్ డైరెక్టర్ ఆన్ డ్యూటీ ల పేరుతో పాఠశాలకు దూరమవడంపై కలెక్టర్ విస్మయ వ్యక్తం చేశారు. ఒలింపిక్ డే రన్ సాధారణంగా ఉదయాన్నే పూర్తవుతుంది. రన్ పూర్తయిన తర్వాత ఆ ఫిజికల్ డైరెక్టర్ సతీష్ మధ్యాహ్నం వరకు పాఠశాల విధులకు హాజరుకాకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ద్వారా తోట సతీష్ విధుల నిర్వహణ అంశం కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా పాఠశాలకు గైర్హాజర్ కావడంపై కలెక్టర్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సదర్ పిడి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అయితే ఈ అంశం జిల్లా వ్యాప్తంగా సర్వత్ర చర్చనీయాంశమైంది. వాస్తవానికి తోట సతీష్ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యుడినంటూ , ఇలా యోగా చూసిన బాధ్యుడినంటూ మరోవైపు ఇతరత్రా పాఠశాలల క్రీడలు అసోసియేషన్ క్రీడల్లో ప్రతిసారి హాజరవుతున్నారు. దీంతో ఆయన పని చేస్తున్న పాఠశాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారంటూ తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ పై పనిచేసే అధికారి అండదండలతోనే సతీష్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు వినికిడి. జిల్లాలోని పలువురు అధికారులకు యోగా శిక్షణ పేరిట వారిని మచ్చిక చేసుకుంటూ జిల్లా కేంద్రంలో జరిగే ప్రతి కార్యక్రమానికి హాజరవుతూ వాస్తవ విధులను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంపై జిల్లా వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తాయి. అధికారుల అండదండలతో ప్రతి క్రీడా సంఘంలో తాను జోక్యం చేసుకుంటూ తనను ఎవరు ప్రశ్నించవద్దని, అధికారులు అండదండలతో తాను ఏమైనా చేస్తానని పలువురిని బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.
కలెక్టర్ పర్యటన నేపథ్యంలోఎవరు ఈ సతీష్ అనేది జిల్లాలోని నలుగురిలో ప్రశ్నార్థకమైంది. వృత్తిరీత్యా వ్యాయామ విద్య ఉపాధ్యాయుడే అయినప్పటికీ... ప్రవృత్తి రీత్యా పైరవీలు.., పెటా, యోగా సంఘాన్ని అడ్డం పెట్టుకొని ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తి ఈ తోట సతీష్. ఇతను మొదటి నుండి విధులకు గైర్హాజర్ అవుతూనే అధికారులు అండదండలతో చలామణి అవుతున్న వ్యక్తి. యోగ సంఘాన్ని అడ్డుపెట్టుకొని నాకు అందరూ తెలుసు., జిల్లా అధికారులు సైతం నా వద్దనే యోగ నేర్చు కుంటారనే అహంతో వ్యవహరించేవాడని పలువురు పేర్కొంటున్నారు. ఆయుష్ ఇన్స్ట్రక్టర్ లను సైతం అవమాన పరుస్తూ, నేను ఏమి చెప్పిన నడుస్తుంది., నాతోపెట్టుకుంటే మీ సంగతి అంతే అంటూ బెదిరిస్తూ ఉంటారని సంబంధిత ఉద్యోగులు వాపోతున్నారు. సంఘ పరంగా కూడా తన సభ్యులు కాకపోతే నానా ఇబ్బందులకు, మనోవేదనకు గురి చేస్తూ ఉంటారు.. ఇతని వలన అనేకమంది మహిళా ఉద్యోగులు సైతం ఇబ్బందులకు గురయ్యారు. బాధితులు అధికారులుకు చెప్పుకున్న ఏమి జరగదులే అనే అభిప్రాయానికి రావడం జరిగింది. అధికారులు సైతం ఆయనకు వత్తాసు పలకడంతో ఆయన ఆగడాలు రోజురోజుకు మితి మీరుతున్నాయి. నా వల్లనే మీకు పదోన్నతులు, అవార్డులు, రివార్డులు వస్తూ ఉంటాయి. నాతో మంచిగా ఉంటేనే తప్ప మీకు ఏమీ లభించవు. అని పీడీ సతీష్ భయ భ్రాంతులకు గురి చేస్తూ ఉంటాడు.. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులను సైతం ఇబ్బందులకు గురిచేస్తూ ఉండడం విశేషం. అసంబంధమైన విషయాలను సైతం పరిగణలోకి తీసుకొని ఆఫీసు, అధికారుల చుట్టూ కాలయాపన చేస్తుంటారు. అధికారుల అండదండలతో మరి ముఖ్యంగా జిల్లా విద్యాశాఖలో డిప్యూటేషన్ పై వచ్చిన అధికారుల అండతో ఈ విధంగా వ్యవహరించడం పై పలువురు ఆవేదనకు గురి అవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు కొంతమంది పూర్తి వత్తాసు పలకడంతో ఇతని ఆగడాల రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి.. ఇటువంటి వ్యక్తి పై తక్షణమే విచారణ జరపి, తగు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా సందబోయిన మహేందర్ నాథ్ యాదవ్ 56వ జన్మదిన వేడుకలు



**జనసైన్యం సిటి**
కరీంనగర్ అఖిలభారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సభ్యులు సందబోయిన మహేందర్ నాథ్ యాదవ్ గారి 56వ జన్మదిన వేడుకలను కరీంనగర్ లో ఘనంగా నిర్వహించారు. ఉజ్వల పార్కు వద్ద గల గోకుల్ ట్రస్ట్ భవన్ లో అఖిల భారత యాదవ మహాసభ కరీంనగర్ జిల్లా శాఖ, మరియు పట్టణ శాఖ మంచాల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బర్తడే వేడుకల్లో 10వ డివిజన్ కార్పొరేటర్ సొగాని కొమురయ్య యాదవ్ పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. బోయవాడలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ముఖరాంపుర లోని గల నియో అనాధ హాస్టల్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని అనాధ పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదో డివిజన్ కార్పొరేటర్ సోగాని కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ మహేంద్ర నాథ్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి పేద ప్రజల కోసం మరియు యాదవ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం అంకితభావంతో కృషి చేస్తున్నారని భవిష్యత్తులో యాదవ సంఘానికి మరిన్ని నిరుపేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మహేందర్ నాథ్ యాదవ్ నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ యాదవ్, యాదవ సంఘం ఫౌండర్ మంచాల పోచన్న యాదవ్, యాదవ ట్రస్ట్ చైర్మన్ బాబ్బురి కుమార్ యాదవ్, ఆవుల మలేష్ యాదవ్, అఖిల భారత యాదవ మహా సభ వర్కింగ్ ప్రెసిడెంట్ సందేబోయిన ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు చేర్ల పద్మా యాదవ్, యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు సందబోయిన గీతాంజలి యాదవ్, పలుమారు మల్లేశం యాదవ్, కాల్వ లక్ష్మీ యాదవ్, జిట్టవేణి పరుశరాములు యాదవ్, తిరుపతి యాదవ్, కాల్వ మల్లేశం యాదవ్, కాల్వ శ్రీనివాస్ యాదవ్, రాములు యాదవ్, జంగ కొమురయ్య యాదవ్, బొలవేని సంతోష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని సుగంధ భరితం చేసిన పరిశోధకుడు నలిమెల భాస్కర్



**జనసైన్యం సిటి**
పరిశోధనలు అనువాదాల ద్వారా వేరువేరు భాషలను ఒకే ఊపిరిలోకి ముడివేసి మట్టిని సుగంధ భరితం చేసిన సాహితీవేత్త నలిమెల భాస్కర్ అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఎన్. గోపి అన్నారు. కరీంనగర్ ఫిలిం భవన్ లో ఆదివారం సాహితీ సోపతి ఏర్పాటు చేసిన భాస్కర్ రెండు పుస్తకాల ఆవిష్కరణ మరియు పురస్కార ప్రదాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశం కు ప్రముఖ జర్నలిస్ట్ నగునూరి శేఖర్ అధ్యక్షత వహించారు. బహుభాషా వేత్త నలిమెల భాస్కర్ ఎంఫిల్ పరిశోధనా గ్రంథం “తెలుగులో సామెతలు ద్రావిడ భాషల్లో తులనాత్మక పరిశీలన”, పీహెచ్డీ పరిశోధనా గ్రంథం “తెలుగు మలయాళ సామెతలు కుటుంబ జీవన చిత్రణ”లను ఆవిష్కరించారు. అనంతరం నలిమెల భాస్కర్ తన తల్లిదండ్రుల పేరున ఈ సంవత్సరం నుండి ఏర్పాటు చేసిన నలిమెల బుచ్చమ్మ-రామచంద్రంల స్మారక తొలి పురస్కారంను ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ కు అందించారు. తెలంగాణ భాషను శ్వాసించిన కవి అన్నవరం దేవేందర్ ను పురస్కారానికి ఎంపిక చేయటం సముచితమని అన్నారు. ఆయన మంచి వ్యక్తిత్వంతో నిరంతర కవి అని అన్నారు. ఆయన కవిత్వం నిండా దేశీయత కనిపిస్తుందన్నారు. నలిమెల హృదయంతో మాట్లాడే రచయిత, లోతైన పరిశోధకుడు, ఆత్మీయ అనువాదకుడు అని కొనియాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్ రఘు మాట్లాడుతూ, భాస్కర్ భారతీయ భాషల నుండి ప్రవహిస్తున్న ఒక గ్రంథాలయం అన్నారు. నలిమెల పరిశోధనలో కుటుంబ జీవన రహస్యాలు, గాఢతలు, అలకలు, ఆప్యాయతానురాగాలు మొదలైన మానవ సంబంధాలు పెనవేసుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గాజోజు నాగభూషణం మాట్లాడుతూ కరీంనగర్లో నలిమెల ఒక సాహిత్య కేంద్రం అన్నారు. ప్రముఖ కవి విమర్శకుడు బూర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భాస్కర్ గారి భాషా పరిశోధన చాలా విలువైనదని ఈ తరం నేర్చుకోవాల్సిందని అన్నారు. తెరవే జిల్లా కార్యదర్శి దామరకుంట శంకరయ్య, రంగినేని మోహనరావు, జూకంటి జగన్నాథం, కూకట్ల తిరుపతి, పొన్నం రవిచంద్ర, పిఎస్ రవీంద్ర, ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ రఘురామన్ , తోటపల్లి జగన్మోహన్రావు, తోట నిర్మల రాణి , కందుకూరి అంజయ్య, రేగులపాటి విజయలక్ష్మి, రేనా ఈశ్వరయ్య, బూర్ల చంద్రశేఖర్, విశ్వప్రసాద్, ఏ.గజేందర్ రెడ్డి, మట్టా సంపత్ కుమార్ రెడ్డి, నాంపల్లి సుజాత, జాబ్ పాషా, విలాసాగరం రవీందర్, పెనుగొండ సరసిజ,బసవేశ్వర్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వేముల సత్యనారాయణ, ముత్యంపేట గంగాధర్, విలాసగరం రవీందర్, తోట నిర్మలా రాణి, పెనుగొండ సరసిజ, మద్దికుంట లక్ష్మణ్,బి వి ఎన్ స్వామి, కేఎస్ అనంతాచార్య, గాజుల రవీందర్ , మాడిశెట్టి గోపాల్, పుప్పాల శ్రీరామ్, సాహిత్య పురస్కార గ్రహీత అన్నవరం దేవేందర్ బంధువులు, భాస్కర్ బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆవిష్కరించిన నలిమేల భాస్కర్ పరిశోధనా పుస్తకాలతో పాటు భాస్కర్ తల్లిదండ్రులపై రాసిన జీవిత కథనం ‘ శిరసెత్తిన శిఖరాలు’ పుస్తకాన్ని ఆసక్తి గల చదువరులకు అందించారు.





## పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**జనసైన్యం సిటి**

భావితరాల ఆరోగ్య భద్రత కోసం, పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు పిలుపునిచ్చారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నేరడిగొండ మండలం వాంకిడిలోని జడ్పి ఎస్ ఎస్ లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమాన్నిఉద్దేశించి అయన మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయ లక్ష్మి, అంగన్వాడీ టీచర్ మానస, బంధం రెగడి అంగన్వాడీ టీచర్ తూర్పు బాయి, సొసైటీ సభ్యులు ఓం కుమార్ గ్రామస్తులు ఇందల్ సింగ్, కైలాష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలోని ప్రతి మండలంలో ఎస్ ఐఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫామ్ లు పంపిణీ ఇంటింటికి బిఎల్వోలు పంపిణీ చేసే విధంగా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ప్రతి మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు నెలకొన్న అపోహలను తొలగించడానికి ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా బిఎల్ఏ -1 సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జిల్లా కలెక్టర్ ను కోరారు. ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక వాలంటీర్లకు ఎస్ఐఆర్ పై నిర్వహించిన ఓరియంటేషన్ ప్రజెంటేషన్ శిక్షణ కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి -108 నియోజకవర్గంలోని జామా మస్జిద్ లో, మంథని నియోజకవర్గంలో ని మహాదేవపూర్ మండల కేంద్రంలోని జామ మస్జీద్ లో విజయవంతం అయింది. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ పై యావత్తు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు బిఎల్ఓ లు అందించే ఎన్యుమరేషన్ ఫారాలు సక్రమంగా నింపి వారికి అందజేయాలన్నారు. ఎవరికైనా ఎస్ ఐ ఆర్ కు సంబంధించిన అంశంలో సందేహాలు ఉంటే మహాదేవపూర్ లో, భూపాలపల్లి లో తమ వాలంటీర్లు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని




పేర్కొన్నారు. ఈ సందర్భంగా బి ఎల్ ఎ-2 లుగా కొంతమందిని ఎంపిక చేసి వారికి ఐడి కార్డులను సైతం జారీ చేశామన్నారు. ఎస్ ఐ ఆర్ పై నిర్లక్ష్యాన్ని నిర్లిప్తతను వీడి కేంద్ర ఎన్నికల సంఘం సూచిస్తున్న మేరకు ఎన్ని మరియు తీసుకొని వాటిని నింపి బిఎల్ఓ లకు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మస్జిద్ కమిటీ అధ్యక్షుడు వలి హైదర్, సభ్యులు సాదిక్ పాషా, వలి పాషా, మహమ్మద్ షాహ్, షాజహాన్, మహాదేవ్ పూర్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు ముజఫ్ఫర్ ఖాన్, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు అమినోద్దీన్, సాజిద్, అన్వర్, రహ్మతుల్లా ఖాన్, సలీం ఖాన్, ట్రైనర్ సయ్యద్ తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లో అభివృద్ధి కమిటీ ల పాత్ర కీలకం



**జనసైన్యం సిటి**

గ్రామ అభివృద్ధి లో అభివృద్ధి కమిటీ ల పాత్ర కిలకమని అర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అదికారి గుడ్ల రామకృష్ణ అన్నారు.అదివారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో నుతనంగా నియామకం అయిన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి మురళి,కమిటీ సభ్యుల ను పిపి రామకృష్ణ శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పీపి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కమిటీ ముందుడీ పనులు చేసి వేములకుర్తి నీ అదర్శ గ్రామంగా తిర్చి దిద్దలన్నారు.గ్రామ అభివృద్ధికోసం తన వంతు సహకారం అందచేస్త నన్నారు.ఈకార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి మురళి, కోశాధికారి అన్నరపు రాజరెడ్డి ,కమిటీ సభ్యులు కుమ్మరిపెల్లి మల్లేశం, పట్నం నర్సయ్య,సిలివేరి మహేష్, అల్లెపు మహేష్,నాయకులు కారం ఇంద్రయ్య,బెల్లలా రాజం,రాధరపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల పట్టాలు




కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందేలా చూస్తామని తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల ధర్మసాగర్ కాలనీ వాసులు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వడి నర్సింగ రావు ను కలిశారు. గతంలో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని ఇచ్చిన హమి ని గుర్తుచేశారు. ఈమేరకు నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,సంబదిత శాఖ మంత్రుల, ,జిల్లా కలెక్టర్ దృష్టి కీ తీసేకెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇప్పించేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షాన ఉంటుందని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తుందని నర్సింగరావు అన్నారు. సంబంధిత శాఖ అధికారులతో మరోమారు నర్సింగరావు ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇల్లా పట్టాల పంపిణీ కార్యక్రమం త్వరలోనే ఏర్పాటు చేసుకొని పట్టాల పంపిణీ చేసుకుందామని ధర్మసాగర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, నాయకులు వేల్పుల సుగుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం
















## దేశానికి పి.వి. నరసింహారావు చేసిన సేవలు చిరస్మరణీయం.



**జనసైన్యం సిటి**
తెలంగాణలోని కరీంనగర్ జిల్లా వంగర గ్రామంలో పుట్టి పెరిగిన పివి నరసింహారావు దేశ ప్రధానమంత్రిగా ఈ దేశానికి ఎనలేని సేవలు చేసినారని అనేక భాషలు తెలిసిన బహుభాషా కోవిదుడు మన పివి. స్వాతంత్ర్య ఉద్యమంలో కూడ తనదైన శైలిలో పాత్ర పోషించారు రాజకీయాలలో మంథని నుండి ఎమ్మెల్యేగా మంత్రిగా, ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో అనేక భూ సంస్కరణలు తెచ్చారు అదేవిధంగా కేంద్ర మంత్రిగా తన హయాంలో విదేశాంగ, హోంశాఖ, రక్షణ, మానవ వనరుల శాఖ మంత్రిగా దేశ ప్రధానమంత్రిగా ఈ దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశ పెట్టారు ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేట్ పెట్టుబడులు విదేశీ కంపెనీలకు భారత మార్కెట్ లోకి పెద్దఎత్తున ఆహ్వానించడంతో భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు పెట్టింది. ఈరోజు మనం ఆర్థికంగా బలోపేతం కావడానికి అరోజు పివి తీసుకున్న నిర్ణయాలే ఒక కరణం అని వారు అన్నారు కరీంనగర్ జిల్లాతో తెలంగాణ రాష్ట్రానికి భారత దేశానికి ఎంతో సేవ చేసిన పివి నరసింహారావు జయంతి సందర్భంగా కరీంనగర్ లో ఉజ్వల పార్క్ లో ఉన్న వారి విగ్రహానికి పూల వేసి నివాళులు అర్పించడంలో జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం, జిల్లా స్థాయి అధికారులు పూర్తిగా విస్మరించారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు తెలంగాణ రక్షణ సేన నాయకులే పార్క్ లో ఉన్న విగ్రహాన్ని శుద్ధి చేయించి పూల మూలాల వేసి నివాళులు అర్పించాడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు నూతి చరణ్, ఉమార్, సుత్రాల రాజన్న, సంతోష్ తదితరులు ఉన్నారు.

## ‘సర్’ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ దుష్ప్రచారాలను నమ్మకండి



**జనసైన్యం సిటి**
సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఓటర్ జాబితా పై దేశావ్యాప్తంగా జరుగుతున్న ఎస్ఐఆర్ (ప్రత్యేకమైన సమగ్ర సవరణ) లో భాగంగా మానకొండూర్ నియోజకవర్గం లో ఇంటింటికి జరుగుతున్న సర్వే పై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఎస్ఐఆర్ మానకొండూర్ నియోజకవర్గ బీఎల్ఏ 1,బీజేపీ రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి అన్నారు .ఆదివారం తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ గ్రామం లో జరుగుతున్న ఎస్ఐఆర్ సర్వే కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ లో భాగంగా ఓట్లు తొలగించబడతాయని కొన్నిచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు అంటున్నారని అన్నారు. కేవలం వారి అవగాహనా రాహిత్యం వల్లనే ఇలాంటి ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామం లోని ఓటర్ ఇంటికి వెళ్లి ఓటు మ్యాపింగ్ తో పాటుగా జరుగుతున్న ప్రక్రియ ను తెలుసుకున్నారు. ప్రతీ బూత్ ల వారిగా నియమించిన బీఎల్ఏ-2 లు బీఎల్ఓ లకు అందుబాటులో ఉండాలని సూచించారు. చనిపోయిన వారి ఓట్లు మరియు నకిలీ ఓట్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పై అలసత్వం వహించినట్లు తెలిస్తే జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని అన్నారు. ఓటు సవరణ చేసుకున్న ఓటర్లకు, సర్వే లో పాల్గొని బీఎల్ఓ లకు సహకరిస్తున్న బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ గంగు మల్లేశం,మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి సుగుర్తి జగదీశ్వరాచారి,సీనియర్ నాయకులు వేల్పుల ఓదయ్య, బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్,సోన్నాకుల రాజు,బీఎల్ఏ-2 సిద్ధ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ‘మన కీ బాత్’ కార్యక్రమాన్ని వీక్షించిన 57వ డివిజన్ కార్పొరేటర్



**జనసైన్యం సిటి**
135వ ‘మన కీ బాత్’ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని 57వ డివిజన్ గణేష్ నగర్ లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రసంగాన్ని సామూహికంగా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్ O B C మోర్చా కో కన్వీనర్ కడర్ల విమల్ , శక్తి కేంద్రం ఇంచార్జ్ దేవి శెట్టి నవీన్ ,బొడ్ల శ్రీరాములు , సుద్దాల వెంకటేష్ , కొత్తకొండ అరుణ్ ,పార్థసారథి , గుంటుక శంకర్ , ప్రసాద్ , భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు,

# ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి




సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమేనని, ప్రపంచ దేశాలకు శత్రువు సామ్రాజ్యవాదమేనని, ప్రజా సమస్యలను అధ్యయనం చేసి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని, ప్రపంచ అభివృద్ధికి సామ్రాజ్యవాద శక్తులే నేడు అతిపెద్ద ప్రమాదంగా మారాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి అశీవాసుదేవరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్లో సిపిఎం కరీంనగర్ డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ రాజకీయ తరగతులకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి క్లాసులను ప్రారంభించి “జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు” అంశంపై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దాని నుంచి బయటపడేందుకు అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలు, ఆర్థిక ఆంక్షలు, ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి తీవ్ర ముప్పుగా మారాయని పేర్కొన్నారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తోందని, కార్మిక చట్టాలను బలహీనపరుస్తోందని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలు చేపడుతోందని విమర్శించారు. దీనివల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యువత, మహిళలపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు మతోన్మాదం, కులవివక్ష, ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, ప్రజాస్వామ్య హక్కులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పార్టీ కార్యకర్తలు రాజకీయంగా, సైద్ధాంతికంగా మరింత చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషిస్తూ ప్రజా సమస్యలపై ఉద్యమాలను నిర్మించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు... పార్టీ నిర్మాణం, ప్రజా సంఘాల బలోపేతం, కార్మిక-రైతు ఐక్యత సాధనలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి నిరంతరం ఉద్యమాలు చేపట్టాలని కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక వాగ్దానాలిచ్చి రెండున్నరేండ్లు గడిచినప్పటికీ, వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. దేశంలో ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట్ రెడ్డి పార్టీ నిర్మాణం”అనే అంశంపై బోధించారు. బీఆర్ఎస్ పాలనలో విసిగిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, కానీ ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సమస్యలను గుర్తించి ప్రజలను చైతన్యవంతం చేసి దశల వారీగా ఉద్యమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మాతంగి శంకర్, పుల్లెల మల్లయ్య, వట్టి జగదీష్, ఎండి గోరేమియా, లక్ష్మణ్, సిద్ధిక్, ఆకాష్,దినేష్ మురళి, నవీన్ ,సిరి,దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పి.వి.నరసింహ రావు జయంతి వేడుకలు




జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని పి.వి, నరసింహారావు జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడాచైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పి.వి.నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ.. తెలంగాణ ముద్దు బిడ్డ అయిన పివి నరసింహారావు బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణ కర్త అని, పివి నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వారికి నివాళులు అర్పిస్తూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా దేశవ్యాప్తంగా ఆర్థిక సంస్కరణలకు రూపు తీసుకువచ్చి,దేశాన్ని ఆర్థికంగా ముందంజలో నిలిపిన వ్యక్తి పి.వి. గారని, వారి ఆశయ సాధన కోసం, వారు చూపిన బాటలో, వారి అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెన్న రాజమల్లయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల ఉదయ్, వంగల విద్యాసాగర్, శుకూర్, నాగుల సతీష్,కుంభాల రాజ్ కుమార్, మాదాసు శ్రీనివాస్, సుదర్శన్, మాలోతు మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 26వ డివిజన్‌లో మంచినీటి పైపుల లీకేజీల మరమ్మత్తు పనులు

**జనసైన్యం సిటి**
26వ డివిజన్ పరిధిలో మంచినీటి పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీల మరమ్మత్తు పనులను స్థానిక కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ దగ్గరుండి చేయిస్తున్నారు. మున్సిపల్ ఇంజనీర్ ఐఎ.జు వెంకటేశ్వర్లు, ఫిటర్ సాజిద్, లైన్‌మెన్ లక్ష్మణ్‌లతో కలిసి కార్పొరేటర్ లీకేజీ ప్రాంతాలను పరిశీలించి, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ గారు మాట్లాడుతూ, డివిజన్ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడడమే తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. లీకేజీల వల్ల నీరు వృథా కావడంతో పాటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు పూర్తి చేసి సక్రమంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ప్రజలు కూడా ఎక్కడైనా లీకేజీలు గమనిస్తే వెంటనే తమ దృష్టికి గానీ, మున్సిపల్ సిబ్బంది దృష్టికి గానీ తీసుకురావాలని కోరారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.




**జనసైన్యం సిటి**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మోడల్ స్కూల్ , రెసిడెన్షియల్ లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి కనీస వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల సమ్మయ్య జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు బద్దం ఎల్లారెడ్డి భవన్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్ ఏఐటియుసి కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా మహాసభ సీనియర్ నాయకులు బొజ్జ సాయిలు అధ్యక్షతన జరిగినది. ఇట్టి మహాసభకు ముఖ్య అతిథులుగా టేకుమల్ల సమ్మయ్య, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ హాజరై మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18000 చెల్లిస్తామని వారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అనేక హామీలను ఇచ్చినప్పటికీ రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని జిల్లాలో పాఠశాలలు ప్రారంభమైనవి అయిన మెనూ పెంచడం జరిగింది. మెనూ ప్రకారం ఖర్చులు ఇవ్వడం లేదని అలాగే ప్రతి నెల జీతాలు బ్యాంకుల్లో పడడం బ్యాంకులలో జమ కాలేదని గతంలో పిల్లలకు వండినటువంటి డబ్బులు ఇంతవరకు రాలేని పరిస్థితి ఉన్నది. వెంటనే పెండింగ్ బకాయిలను ఇస్తూ ప్రతినెల ఐదో తారీకు వరకు వేతనాలు ఇవ్వాలని గత ప్రభుత్వం 5000.. రూపాయలు ఇస్తానన్న మాట నీటి మాటలు గానే మిగిలిపోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇస్తానన్న కనీస వేతనం ఇవ్వాలని అంగన్వాడీ కేంద్రాలకు ఏ రకంగానైతే వస్తువులు సప్లై చేస్తున్నారో మధ్యాహ్న భోజన కార్మికులకు కూడా అదే రకంగా నిత్యవసర వస్తువులు పప్పులు, నూనెలు, గుడ్లు, కూరగాయలు, సప్లై చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచి వాళ్ళ సమస్యలను పరిష్కరించి మెనూ ప్రకారం ప్రభుత్వమే సప్లై చేయాలని ప్రభుత్వానికి కోరారు. మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది . మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్. జిల్లా గౌరవ అధ్యక్షులుగా టేకుమల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులుగా బొజ్జ సాయిలు, ఉపాధ్యక్షులుగా లక్ష్మి, దేవమ్మ, ప్రధాన కార్యదర్శిగా కె రజిత, సహాయ కార్యదర్శిలు గా కవిత ,సరోజన కార్యవర్గ సభ్యులుగా సరోజన, కనకమ్మ, కవిత ను మా సభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**జనసైన్యం సిటి**

సుభాష్ నగర్ BRR కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో చిన్నారులకి పోలియో చుక్కలు వేసిన అనంతరం నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో చుక్కలు పూర్తి సురక్షితం అని రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రంగా కొనసాగించడానికి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## బీఎస్పీ లో చేరిన కాంగ్రెస్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు




**జనసైన్యం సిటి**

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల వెంకన్న ఆద్వర్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు గాజుల లింగమూర్తి నేత , ఉడుత రమేష్ నేత , ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకులు బోగ కనుకయ్య నేత లు ఈ రోజు బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం సమక్షంలో పార్టీ లో చేరగా ఆయన వారికి కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు బహుజనులకు ఎంతో కీలకమైనవి అని అవి భారత రాజ్యాంగం ని కాపాడుకునే ఎన్నికలని అన్నారు. బిజెపి రాజ్యాంగం ను మార్చే కుట్ర చేస్తుందన్నారు. రాజ్యాంగం రద్దు అయితే మనం శాశ్వతం గా బానిసత్వం లోకి పోతామని నిషాని రామచంద్రం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పద్మశాలీలు అందరు బహుజన్ సమాజ్ పార్టీలో భాగస్వాములు కావాలని కోరారు. కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు బిసిలను కరివేపాకుల్లాగా వాడుకుంటాయన్నారు. సిరిసిల్ల లో మూడు వందల ఓట్లు లేని దొరలు ఎలా ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారని అన్నారు. బహుజన సమాజం రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని ఓట్లు అమ్ముకోవద్దని సూచించారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి సర్వజన హితాయ సర్వజన సుఖాయ నినాదం తో సమాజంలో అన్ని కులాల వారికి జనాభా దమషా న రాజ్యాధికారం లో వాటాలు ఇచ్చి వారిని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తున్నారు అని అన్నారు . బీఎస్పీ ద్వార మాత్రమే బిసి లకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు జనాభా పరంగా టికెట్లు ఇవ్వలేదని అన్నారు. బిసిలకు రాజ్యాధికారం కోసమే మాన్యవర్ కాన్షీరాం బీఎస్పీ ని స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జోన్ ఇంచార్జ్ పల్లే ప్రశాంత్ గౌడ్ , పార్లమెంట్ ఇంచార్జి బోయిని బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మంచికట్ల రమేష్ నేత , వెంగల అంజనేయులు నేత అసెంబ్లీ ఇంచార్జ్ గడ్డం మధుసూదన్ , అసెంబ్లీ కార్యదర్శి నక్క విజయ్ , తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు.




నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా లో ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా దినం తప్పి దినం సురక్షితమైన త్రాగు నీరు అందించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు.

స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా ఆదివారం రోజు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కరీంనగర్ నగరపాలక సంస్థ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఫిల్టర్ బెడ్ లో 34,14 ఎంఎల్ డి నీటి సంపులు, మోటారు పంపులు, ప్యానల్ బోర్డును పనితీరును పరిశీలించారు. నీటి శుద్ధీకర ప్రక్రియలో క్లోరినేషన్ విధానం, మానేరు డ్యాం నీటి సామర్థ్యం మోటారు పంపుల పనితీరు, వాటికి అనుసందానంగా ఉన్న ప్యానల్ బోర్డుల సాంకేతిక స్థితిగతులను స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం బూస్టర్ పంపులను సందర్శించి వాటి పనితీరు పరిశీలించారు. ప్రస్తుతం బూస్టర్ల ద్వారా నీటి శుద్ధీకరణకు రావాటర్ సేకరిస్తున్న విధానానం, స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా మోటార్లు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తితే తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచుకోవాలని స్థానిక సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా వర్షాకాలం, ఇతర వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు నీటి శుద్ధీకరణ కేంద్రంలో జరుగుతున్న క్లోరినేషన్ ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు. క్లోరినేషన్ విధానం లో ఆలం కలుపుతున్న వివరాల పై సిబ్బందిని ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత పరిమాణంలో ఆలం కలుపుతూ సరైన క్లోరినేషన్ చేసి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలని సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సంధర్బంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ....?"నగర ప్రజల ఆరోగ్య రక్షణే ప్రథమ ప్రాధాన్యతగా...నగరపాలక సంస్థ ద్వారా సురక్షితమైన తాగు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తు.... సమయానికి అనుగుణంగా దినం తప్పి దినం త్రాగు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నీటి శుద్ధీకర కేంద్రంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. బూస్టర్ పంపుల ద్వారా రావాటర్ ను సేకరించి... సరైన పద్దతిలో ఆలం కలుపుతూ... నీటిని శుద్ధి చేసి... లాబ్ ద్వారా నాణ్యత పరీక్షల అనంతరమే నీటిని ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం వహించకుండదని నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలి సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ నీటి సరఫరా లో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. ప్రస్తుతం మానేరు డ్యాంలో 889 పీట్ల వద్ద నీటి సామర్థ్యం ఉందని తెలిపారు. 5.8 టీఎంసీల నీరు మానేరు డ్యాం లో ఉందని... బూస్టర్ పంపుల ద్వారా 45 ఎంఎల్ డి రా వాటర్ ప్రతి రోజు నీటి శుద్దీకర కేంద్రంకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 40 ఎంఎల్ డి శుద్దిచేసిన సురక్షితమైన నీటిని ప్రజలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. మానేరు డ్యాం నీటి మట్టం 889 లెవల్ నుండి 876 వరకు ఫీట్ల వరకు కూడ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా బూస్టర్ల ద్వారా రా వాటర్ తీస్కునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఇంకా 13 ఫీట్ల లెవల్ డ్యాం నీటి మట్టం తగ్గే వరకు కూడ బూస్టర్ల ద్వారా నీటిని సేకరించవచ్చని ఇందులో ఎలాంటి ఇబ్బందీ లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ముందస్తు కార్యచరణతో నగరపాలక సంస్థ నీటి శుద్దీకరణ కేంద్రం అన్ని రకాల చర్యలు చేపడుతూ.... నీటిని క్లోరినేషన్ చేస్తుందని తెలిపారు. సరైన పాలల్లో ఆలంను కలుపుతూ... స్టాండ్ బై లో మోటార్లను సిద్దంగా ఉంచుకొని ఎప్పటి కప్పుడు నీటిని శుద్ధి చేస్తుందని తెలిపారు. శుద్దీకరణ చేసిన ప్రతి సాంపిల్ ను సేకరించి స్థానిక ల్యాబ్ లో నీటి నాణ్యత పరీక్షలు చేసి... అప్పుడు నీటిని లో హై లెవల్ రిజర్వాయర్, ఎంబిఆర్ లకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే ఆరు నెలల వరకు కూడ మానేరు డ్యాం నుండి నీటిని సేకరించి శుద్దీకరణ చేసేందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఆరు నెలలు గడిచిన ప్రస్తుతం ఉన్న నీటిని బూస్టర్ల ద్వారా సేకరించవచ్చని... తాగు నీటికి ఎలాంటి ఇబ్బంది తలెత్తదని స్పష్టం చేశారు. కావున నగర ప్రజలు మంచి నీటి సరఫరా విషయంలో ఎలాంటి ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. త్రాగు నీటి సరఫరా పట్ల ఎవరికి భయాందోళన అవసరం లేదన్నారు. ఇటీవల వస్తున్న వార్తల పట్ల నగర ప్రజలు అపోహా చెందుతున్న నేపథ్యంలో వారి అపోహాలు, ఆంధోళనలు తొలగించడానికి సంబంధిత సమాచారం తెలియచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా విషయంలో అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అన్ని రకాల తగిన చర్యలు తీస్కోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ఆరంభం అయింది కాబట్టి వర్షాలు సమృద్ధిగా కురిస్తే బూస్టర్ పంపుల అవసరం కూడ తొలగిపోతుందని... కావల్సిన రావాటర్ ను మానేరు డ్యాం నుండి సేకరించవచ్చని తెలిపారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరా విషయంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందీ లేదని... రాదని స్పష్టం చేశారు.

## 53వ డివిజన్‌లో లోతట్టు ప్రాంతాల పరిశీలించిన మేయర్




కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 53వ డివిజన్‌లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ , స్థానిక కార్పొరేటర్ శ్వేత రమన్ , మున్సిపల్ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పర్యటన సందర్భంగా మంచిర్యాల చౌరస్తా నుంచి శర్మనగర్ వరకు ఉన్న లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు, మురుగు నీరు ఇళ్లలోకి చేరుతున్న సమస్యను స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను పరిశీలించిన మేయర్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నగరంలోని అన్ని డివిజన్లలో మురుగు కాలువల పూడికతీత (సిల్ట్ తొలగింపు) పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల 51వ డివిజన్‌లో కూడా ఇదే తరహా పనులను పరిశీలించినట్లు పేర్కొన్నారు.

రోడ్లపైకి, ఇళ్లలోకి వర్షపు నీరు చేరే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద సుమారు రూ. 25 కోట్ల వ్యయంతో డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) సిద్ధం చేసి, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు పలు సూచనలు చేశారు. మురుగు కాలువల్లో ప్లాస్టిక్, చెత్త వేయవద్దని, పూడికతీత పనుల సమయంలో మట్టికన్నా ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత కరీంనగర్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఇంటింటి చెత్తను మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటోలకు మాత్రమే అందించాలని, ఆటోలు రాని ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్లు లేదా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేయర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలకు మించిన స్థాయిలో కలవర పెడుతున్న ప్లాస్టిక్ సమస్య.



వడ్డేపల్లి మల్లేశం

ప్రజా సమస్యలకు మించిన స్థాయిలో కలవర పెడుతున్న ప్లాస్టిక్ సమస్య. ఉత్పత్తి యూనిట్లను తగ్గించి వ్యర్థాల ప్రత్యామ్నాయ వినియోగం పెంచ కలిగితేనే మనుగడ సాధ్యం. తెలంగాణ లో భయంకర చేదు నిజాల విశ్వరూపం ఇది.

పాలకులకు ప్రజా సమస్యల కంటే ప్లాస్టిక్ భూతాన్ని వదిలించుకోవడం ప్లాస్టిక్ దుష్పరిణామాల బారిన పడకుండా ప్రజలను కాపాడుకోవడం మరింత భారంగా పరిణమించినది. అయితే ఇది ప్రత్యక్షంగా పరోక్షంగా మానవ సౌకర్యం కోసం అతిగా ఆశపడి చేసిన వికృత పన్నాగాల ఫలితమే అని పాలకులు ప్రజలు అంగీకరించి తీరాల్సిందే. భారతదేశ వ్యాప్తంగా రాష్ట్రాలు ప్రాంతాలకు అతీతంగా ప్రతి చోట బజార్లో ఇండ్లలో నదిలో సముద్రంలో చెరువులో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే .నిత్యజీవితంలో సౌకర్యాలకు విలాసాలకు అలవాటు పడిన కారణంగా సాంప్రదాయ వినియోగ వస్తువులకు భిన్నంగా ప్రకృతిని విచ్ఛిన్నం చేసే ప్రమాదకర వస్తువులు వినియోగంలోకి రావడం వరుసగా గమనించవచ్చు. అందులో భాగమే ప్లాస్టిక్ ఉత్పత్తిలోనూ వినియోగంలోనూ ఎలాంటి నియంత్రణ లేకుండా అవకాశం అవసరం సౌకర్యం కోసం మాత్రమే పాకులాడుతుంటే ఇవ్వాలా మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలోను మనిషి చుట్టూ ఆవరించి ప్రమాద ఘ ౦ టికలు మోగిస్తున్నాయి. ఒక్క తెలంగాణ రాష్ట్రాన్ని పరిశీలిస్తే ఒక్కొక్క వ్యక్తి ఏడాదికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ వస్తువుల పరిమాణం 14 కిలోలు దాటినట్లు నిపుణుల అభిప్రాయపడుతున్నారు. వీటి వినియోగం కారణంగా 2019లో రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 685 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అయితే 2025 కు వచ్చేసరికి రెండింతలకు పైగా అంటే 1587 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నట్లు గణాంకాలు చెబుతుంటే ఈ పరిణామం ఎక్కడికి దారితీస్తుందో అర్థం కావడం లేదు పర్యావరణ ప్రేమికులకు. నేల నీరు ఆకాశము వాతావరణము ఎండా వర్షం పరిస్థితులను ప్రధానంగా ప్రభావితం చేస్తున్న ప్లాస్టిక్తో పర్యావరణం యావత్తు కాలుష్య కో రల్లో చిక్కిపోవడం అంతులేని విషాదగాథ. 2025లో ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం 5.79 లక్షల టన్నులకు చేరింది ఈ వ్యర్థాన్ని ఏం చేద్దాం?ఎలా వినియోగిద్దాం? ఎలా ప్రకృతికి విఘాతం కాకుండా చూద్దాం అనేవి మన ముందున్న ప్రశ్నలు.



### ప్రత్యామ్నాయ అవకాశాలు లేవా?

వినియోగించినటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ కు వినియోగించడంతోపాటు మిగతా మొత్తాన్ని ప్రకృతికి నష్టం కాని రీతిలో ధ్వంసం చేయగలిగే అవకాశం ఉంటే తప్ప ఎదుర్కోవడం సాధ్యం కాదు. కానీ రీసైక్లింగ్ కు కేవలం 13 శాతం మాత్రమే అధికభాగం ఏ రకంగా వినియోగించబడక గుట్టలు గుట్టలుగా పేరుకొని పోయిన కారణంగా ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసిపోయే అవకాశం లేదు, విడిచిపెడదామంటే ప్రకృతి కాలుష్య కోరల్లో చిక్కిపోయే ప్రమాదమున్నది ఎలా? ఇది పెద్ద సంకట పరిస్థితి ఈ పరిస్థితులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినియోగించిన వ్యర్థాలను తిరిగి తిరిగి పునర్ వినియోగించడం వలన కొంతవరకు అదుపు చేయవచ్చు కానీ ఆ సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేని కారణంగా ఇతర దేశాలతో పోల్చుకున్నప్పుడు భారతదేశంలో పునర్వినియోగ సామర్థ్యం చాలా తక్కువగా ఉండడం మన పర్యావరణ సమతూకాన్ని దెబ్బతీస్తున్నది. సింగల్ యూస్ ప్లాస్టిక్ పైన నిషేధం ఉన్నప్పటికీ దాని ఉత్పత్తి గణనీయంగా పెరగడం కూడా పెద్ద మొత్తంలో పేరుకు పోవడానికి కారణం అవుతుంది. అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం సరిగా అమలు కాకపోవడంతో కొన్ని వర్గాల లబ్ధి కోసం చూసి చూడనట్లు వ్యవహరించడం కూడా రాష్ట్రం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి పోవడానికి కారణం అవుతుంది. ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన చెందుతున్న అనేక దేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల పునర్వినియోగం రీసైక్లింగ్ పెద్ద మొత్తంలో ఉన్న కారణంగా అక్కడ ప్లాస్టిక్ పెద్ద సమస్యగా లేదు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ తయారీని నిషేధించడం కూడా చాలా అవసరం. వీలున్న మేరకు ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతకడం కూడా సమయోచితం.

ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు నీళ్లలో నదులలో సముద్ర జలాలలో పేరుకుపోవడంతో పశువులు, పక్షులు, చేపలు, ఎచరాలు,మనుషులు మృత్యు బారిన పడడం ప్రకృతికి ద్రోహం కాదా! ప్రజల గూర్చి హామీలు వాగ్దానాలు ఇస్తున్నటువంటి ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ప్రకృతి ప్రేమికులుగా పర్యావరణాన్ని రక్షించుకోవడానికి మాత్రం ఆ స్థాయిలో కృషి చేయడం లేదు.

### కొన్ని దేశాల సమయోచిత నిర్ణయాలు

జర్మనీలో ప్లాస్టిక్ రీసైలింగ్ 70 శాతానికి పైగా ఉండడం సంతోషకర పరిణామం. ప్లాస్టిక్ సామాగ్రిని వ్యర్థలను తిరిగి సేకరించడం కూడా సమయోచిత పద్ధతిలో కొనసాగుతున్న కారణంగా 90 శాతానికి పైగా ఉంటుందని తద్వారా వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడ కా కుండా ఒక ప్రత్యేకమైన



పద్ధతిలో వినియోగిస్తున్నట్టు తెలుస్తున్నది. దక్షిణ కొరియాలో వ్యర్థాల నిర్వహణ కఠినంగా ఉండడం వల్ల అక్కడ దాదాపుగా 70 శాతానికి పైగా రీసైక్లింగ్ అమలవుతున్నట్టు తెలుస్తున్నది. అంతేకాకుండా చెత్తను సరిగా వేరు చేయకపోతే భారీ జరిమానాలు విధించే పద్ధతి అమలులో ఉండడం కూడా ఒక పెద్ద అవకాశం. బల్ గే రియాలో 59 శాతం, జకస్త వేకియాలో 56% వ్యర్థాలను పునర్వినియోగించే సామర్థ్యం సాంకేతిక నైపుణ్యం ఉండడం తెలంగాణ లో మాత్రం 13 శాతం మాత్రమే సామర్థ్యం కలిగి ఉండడం ఇక్కడ పరిశీలించదగిన అంశం.

### ఇతర వినియోగాన్ని మరింతగా పెంచాలి

ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలు సిమెంటు, అయిల్, ఇతర పరిశ్రమలకు వెళ్తున్నట్టుగా తెలుస్తున్నది.

సుమారు 10 75 టన్నుల ప్లాస్టిక్ కూడా ఇంధనంగా వినియోగంలోకి వస్తున్నట్టు తెలుస్తున్నది. అయినప్పటికీ కూడా ఇతర దేశాల యొక్క సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడంతో మెజారిటీ వ్యర్థాల వినియోగించుకోగలిగితే ఉత్పత్తి ఖర్చును భారీగా తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా మెరుగుపడే అవకాశం ఉంటుంది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా భారతదేశ వ్యాప్తంగా ఈ గడ్డు పరిస్థితి నుండి బయట పడాల్సి ఉంది. ఒక తెలంగాణకు సంబంధించిన గణాంకాలను ప్రస్తావించినప్పటికీ భారతదేశమంతా దాదాపు ఇదే పరిస్థితులు ఉన్నందున తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టడమే సమయోచితంగా ఉంటుంది. అదే సందర్భంలో ప్లాస్టిక్ ఉత్పత్తి యూనిట్లను తగ్గించడం, ఇతర విధానాలను అవలంబించడం, అందుకు ప్రజలు కూడా పెద్ద మొత్తంలో సహకరించినప్పుడు మాత్రమే ప్లాస్టిక్ వినియోగం కూడా భారీగా తగ్గే అవకాశం ఉంటుంది. మన కుటుంబ అవసరాలు ఎంత ముఖ్యమో దేశ పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యం. సామాజిక బాధ్యత గల పౌరులుగా మన కర్తవ్యాన్ని మరిస్తే ఎలా?



## పద్మశాలీలు రాజకీయంగా చైతన్యం కావాలి.




పద్మశాలీలు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మెతుకు సత్యం పిలుపునిచ్చారు. ఇటీవల ఎన్నికైనగోపాల్ రావు పేట పద్మశాలి సేవా సంఘం మరియు యువజన సంఘం నూతన కార్యవర్గాల ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నూతనంగా ఎన్నికైనటువంటి పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం గారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. పద్మశాలి యువజన సంఘం కార్యవర్గం జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మహేషుని మల్లేశం ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన తో ప్రతి పద్మశాలి ముందుకు వెళ్లాలని, రాజకీయంగా మనమందరం చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సామాజిక వర్గానికి చేయూతను అందించాలని పిలుపునిచ్చారు. చేనేత సామాజిక వర్గం అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేటర్లు శ్రీ వాసాల రమేష్, శ్రీ వేముల శేఖర్, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణ హరి, జిల్లా పద్మశాలి యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహేష్ ని మల్లేశం జిల్లా పద్మశాలి సంఘం నాయకులు అల్లభద్రయ్య స్వర్గం లక్ష్మీనారాయణ, పెంటి శ్రీకాంత్, రాజు, పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులుగా కొలిపాక మల్లయ్య ఉపాధ్యక్షులుగా కొలిపాక మల్లేశం ప్రధాన కార్యదర్శిగా కొలిపాక కమలాకర్ కార్యనిర్వహక కార్యదర్శిగా రాంపల్లి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శిగా మచ్చ గంగయ్య కోశాధికారిగా సిరిపురం మల్లేశం కార్యవర్గ సభ్యులుగా నల్ల శ్రీనివాస్ కొలిపాక నాగరాజ్ కొలిపాక లక్ష్మణ్ అలువాల శంకర్ గోనె రాజు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అలువాల విష్ణు ఉపాధ్యక్షులుగా కొలిపాక శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా రుద్ర నాగరాజ్ కార్యనిర్వహక కార్యదర్శి గా మామిడాల నాగరాజ్ సంయుక్త కార్యదర్శిగా అలువాల గంగాధర్ కోశాధికారిగా కొలిపాక ప్రవీణ్ కార్యవర్గ సభ్యులుగా కొలిపాక కమలాకర్ ఎలిగేటి మహేష్ గోనె రమేష్ ఎలిగేటి మహేష్ ఏన్నం రామాంజనేయులు, సిరిపురం గంగరాజు పద్మశాలి సంఘం సలహాదారులు అలువాల సత్యనారాయణ మరియు పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర రాజు




కరీంనగర్: పే అండ్ అకౌంట్స్ శాఖలో జాయింట్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఎం. వెంకటేశ్వర రాజు ఈ నెల పదవీ విరమణ పొందనున్న సందర్భంగా కాంట్రాక్టర్స్ అసోసియేషన్ భవనంలో ఉద్యోగులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, అలాగే వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన అధికారులు, ఉద్యోగులు హాజరై ఎం. వెంకటేశ్వర రాజును మెమెంటోలు, పుష్పగుచ్ఛాలు, గజమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బొంకురి శంకర్ హాజరై పదవీ విరమణ పొందుతున్న అధికారిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమైన ప్రక్రియ అయినప్పటికీ, విధి నిర్వహణలో చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయని అన్నారు. కరీంనగర్ జిల్లాలో దాదాపు మూడు సంవత్సరాలపాటు జాయింట్ డైరెక్టర్గా పనిచేసిన ఎం. వెంకటేశ్వర రాజు ఉద్యోగుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల పట్ల ఎం. వెంకటేశ్వర రాజు చూపిన ఆప్యాయత, అందరికీ అందుబాటులో ఉండే తీరు, పరిపాలనలో నిష్పక్షపాత వైఖరి ఆదర్శప్రాయమని అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఆయన అందించిన సహకారం ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టీఎన్జీవో నాయకులు ఎం. వెంకటేశ్వర రాజును గజమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, టీఎన్జీవో నాయకులు ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ మహేందర్ సింగ్, రాగి శ్రీనివాస్, హరికృష్ణ, ఒంటెల రవీందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గంగారపు రమేష్, పోలు కిషన్, హస్గర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి, సుధాకర్ రెడ్డి, శ్రీమాన్ రెడ్డి, రమేష్ తదితర వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూనావత్ మోహన్ నాయక్ కు ఘన సన్మానం



**జనసైన్యం సిటి**

జిల్లా కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులుగా నూనావత్ మోహన్ నాయక్ గారికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు స్టేట్ కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట సరూప జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం బీదర్ పల్లి సర్పంచ్ మాచర్ల కుమార్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ .కోయడ మండల అధ్యక్షులు రమేష్ అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ మడక రవికుమార్ గంగుల కుమార్ తదితరు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో 'మన్ కీ బాత్' వీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జనసైన్యం సిటి**

ఆదివారం రోజున ప్రసారమైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ప్రోగ్రాం ను హుజురాబాద్ బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు తో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి వీక్షించారు. 'మన్ కీ బాత్' కార్యక్రమం అనంతరం, గంగాడి కృష్ణారెడ్డి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ మన్ కి బాత్ సందర్భంగా ఆత్మనిర్బర్ భారత్ గురించి ప్రధానంగా ప్రస్తావించారని , అందులో ముఖ్యంగా దేశ రక్షణ రంగంలో సాధిస్తున్న అద్భుత ప్రగతిని, స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రక్షణ పరికరాలు, ఆయుధాల గురించి వివరించారన్నారు. ముఖ్యంగా ప్రపంచంలోనీ పలు దేశాల్లో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల దృశ్య ప్రధాని చేసిన విజ్ఞప్తి మేరకు. వనరులను పొదుపు చేయడంలో దేశ ప్రజలు చూపినచొరవఅభినందనీయమని, ఇది దేశభక్తికి నిదర్శనం అన్నారు. మూఢనమ్మకాల వల్ల సమాజానికి జరిగే నష్టం పై ప్రధాని చేసిన హెచ్చరికలు యువత ఆలోచన ధోరణిని మార్చేలా ఉన్నాయని , వాస్తవాల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలని మోడీ కోరడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జరిగిన వేడుకలను మన క్రీడాకారుడు వాళ్లు యోగ తన ఛాంపియన్షిప్ లో సాధించిన పతకాలను ప్రధాని ప్రత్యేకంగా అభినందించడం క్రీడాకారులకు స్ఫూర్తి నిస్తుందని తెలిపారు. జల సంరక్షణకు ప్రాధాన్యతనివ్వాలని ,ప్రతి వర్షపు నీటి బొట్టునుపరిరక్షించుకోవాలని, 'క్యాచ్ ది రెయిన్' ప్రచారాన్ని విజయవంతం చేయాలని ప్రధాని మోదీ కోరడం జరిగిందన్నారు. నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలపై స్పందిస్తూ.. కార్లు, ద్విచక్ర వాహనాల వాడకాన్ని తగ్గించి ప్రజా రవాణాను ఎక్కువగా ఉపయోగించాలని ప్రధాని మోడీ సూచించారని , యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గించడం సంతోషకరమని, వాటికి బదులు ఇతర పొదుపు మార్గాలను అన్వేషించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారనీ తెలిపారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన గురించి ప్రధాని మోదీ ప్రజలకు అవగాహన కల్పించారన్నారు.

**జిల్లావ్యాప్తంగా సర్ పై సమీక్షలు...**

హుజురాబాద్ పట్టణంలో పట్టణంలో జరుగుతున్న సర్ ప్రక్రియపై జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం రోజు జరిగిన ఈ సమీక్ష సమావేశాలలో బిఎల్ఏ 2, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ జరుగుతున్న విధానంపై శక్తి కేంద్రాల వారిగా సమీక్షలు జరిగాయన్నారు. ముఖ్యంగా ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించి , ఓటర్ నమోదు, చిరునామా మార్పులు తప్పుల సవరణలు వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన ప్రతి యువతి యువకుడు ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) ఇంటింటికి వచ్చి చేసే వెరిఫికేషన్ ప్రక్రియలో పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన వారెవరు జాబితా నుండి తొలగించబడకుండా చూడాలని కోరారు. ఓటరు జాబితాలో లోపాలు లేకుండా చూడడం పార్టీ గెలుపులో మొట్టమొదటి మెట్టు అని, బూత్ స్థాయి కమిటీలు ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు మాజీ పట్టణ అధ్యక్షులు గంశెట్టి రాజు బిజెపి సీనియర్ నాయకులు గూటం అశోక్ రెడ్డి ఫిలిం సెన్సార్ సెంట్రల్ బోర్డు మెంబర్ సబ్బని రమేష్ బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి ప్రభాకర్ కౌన్సిలర్లు దామేర అనూష అనురాగ్ పంజాల మనోజ్ కొలుగురి సుమలత సుమన్ తుర్పాటి లక్ష్మీ దుర్గ నరాలరాజశేఖర్ తిప్పబతిని రాజు అంకతివాసు గుర్రం సంతోష్ కోడిమ్యాల పవన్ కొలిపాక వెంకటేష్ మోటపోతుల రాకేష్ ఇల్లందులప్రణీత్ బోరగాల సారయ్య గంటసంపత్ బొడిగే రాధ కుర్రసంపత్ కుసుమసమ్మయ్య మూషంవెంకటేశ్వర్లు నీలం రవీందర్ యాటరాజేష్ మునిగంటినాగరాజు తేలుకుంట్ల శ్రీనివాస్ నల్లరాజ్ కుమార్ తిప్పబత్తిని రాజేందర్ దాసరివీరయ్య కొయ్యడ రమేష్ బిఎల్ఏ టూ లు భూత్ అధ్యక్షులు బిజెపి పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పట్టణ పాన్ షాప్ యూనియన్ అధ్యక్షులుగా పాండ్రాల దేవా



జనసైన్యం సిటి

కరీంనగర్ పట్టణ పాన్ షాప్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది అధ్యక్షులుగా పంద్రాలా దేవా ఉపాధ్యక్షులుగా సిరి సంపత్ సెక్రటరీ గా పవన్ క్యాషియర్ గా ఎలియాజ్ జాయింట్ సెక్రటరీ గా సదానందం గౌరవ అధ్యక్షులుగా తోట అనిల్ వేణు పొన్నం కుమార్ ఎన్ని కయ్యారు ఈ సందర్భం గా అధ్యక్షులు దేవా మాట్లాడుతూ... పాన్ షాప్ నడుపుకుని జీవనం సాగిస్తున్న..యజమానులకు ఎలాంటి సమస్య ఉన్నా యూనియన్ అండగా ఉంటుందని అన్నారు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు అని దేవా తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు శాలువా తో దేవ ను సత్కరించారు.